ANDHRA JYOTI Vijayawada, Regd. No. H 543 ★★★ Telephone 1343

122097

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	వీకెంట్ ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 6 :: సంచిక 329 | విజయవాడ, జూన్ 2, 1966 గురువారం | 6 పేజీలు :: 10 పైసలు

"మౌనం త్వరిత రోగనివారిణి"

లండన్, జూన్ 1-దర్శం అనువత్రికలోని డాక్టర్లు, నర్సులు తమ రోగులు మాట్లాడకుండా ఉండేటట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మౌనంగా ఉండటం వల్ల వ్యాధులు త్వరగా నయం కావటమే కాక నమ్మకంతోటీరు ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. మౌనంగా ఉండాలని రోగులకు సూచించడానికి ఇక్కడి డాక్టర్లు, నర్సులు కూడా "ష్ ష్ ష్" అని వ్రాసిన బ్యాడ్జీలను ధరిస్తున్నారు.

హైకోర్టు జడ్జిద్వారా అగ్నిప్రమాద కారణాల విచారణ

విజయవాడలో, గుంటూరులో, వాటి పరిసరప్రాంతాలలో జరిగిన విషాద సంఘటనలపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

నివేదికను రెండు మాసాలలోగా సమర్పించవలసి వుంటుందని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 1—

గుంటూరులో, విజయవాడలో, వాటి పరిసర ప్రాంతాలలో జరిగిన అగ్ని ప్రమాదాలను గురించి నివారణ జరపడానికి హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

మంత్రివర్గం సమావేశం ముగిసిన తర్వాత ప్రభుత్వ ప్రతినిధి పత్రికలవారితో మాట్లాడుతూ న్యాయమూర్తి తన నివేదికను రెండు మాసాలలోనే ప్రభుత్వానికి సమర్పించవలసి వుంటుందని తెలియజేశారు.

సివిల్ సర్జన్స్ ప్రైవేట్ ప్రాక్టీసు నిషేధం

సివిల్ సర్జన్స్ ప్రైవేట్ ప్రాక్టీసును నిషేధించాలని ఈరోజు మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వేతర ప్రాక్టీసును రద్దుచేసిన దృష్ట్యా ప్రతి సివిల్ సర్జన్‌ను అతని జీతంలో 50 శాతానికి సమానమైన సొమ్మును చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది అయితే ఈ మొత్తం 500 రూపాయలకు మించరాదు.

పరిపాలన సంస్కరణల కమిటీ

బొంబాయిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో చర్చలు

బొంబాయి, జూన్ 1— ప్రభుత్వం అనుసరిస్తున్న పరిపాలనా పద్ధతులు, సిబ్బంది విధులు-వీటివల్ల తలెత్తుతున్న పలు సమస్యలను గురించి శ్రీ మురార్జీ దేశాయ్ నాయకత్వాన నియమించబడిన పరిపాలనా సంస్కరణల కమిటీ నిన్న ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో అధికారులతో చర్చలు జరిపింది.

ఈ సమస్యల పరిశీలనలో మురార్జీ కమిటీకి శ్రీయుతులు కె. ఎమ్. డి ఛారనే (పారిశ్రామికవేత్త, బ్యాంకరు) ఎన్. ఆర్. పట్కార్ (బొంబాయి మేయరు), రామనాథ్ రోడా (రాజకీయ వర్తకుల సంఘం అధ్యక్షుడు), హెచ్. ఎమ్. సీర్వాయ్ (న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు) తోడ్పడినారు.

పరిపాలన పద్ధతులలో కడచిన 19 సంవత్సరాలుగా సాధించిన అభివృద్ధి పేర్కొనదగినదే అయినప్పటికీ పరిశ్రమలకు లైసెన్సులు, ముడిపదార్థాలు, విడిభాగాలదిగుమతులపై కంట్రోళ్లను సడలించిన పక్షంలో ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా పురోగమించగలదని కమిటీముందు సాక్ష్యం ఇవ్వబడింది.

పెచి హెలికాప్టర్ల కొనుగోలు సమస్య

శ్రీ పునాదివివరణ

తిరువేంద్రం, జూన్ 1—కొద్దిదూరాలలో ప్రయాణాలు చేయడానికి వీలుగా "నోర్డ్ రకం" పెచి హెలికాప్టర్లను కొనడం చేసే సమస్యను కేంద్రం పరిశీలిస్తున్నదని రవాణాశాఖ మంత్రి శ్రీ వి. ఎం. పునాది విన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఈ విమానాలలో 22 మంది ప్రయాణం చేయవచ్చునని, కొద్దిపాటి దూరాలకు ఇవి చిక్కటి ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు.

కాంగ్రెసులో విలీనానికి బీహార్ జనతాపార్టీ నిర్ణయం

పాట్నా, జూన్ 1— కాంగ్రెసులో విలీనం కావాలని జనతాపార్టీ మొన్న నిర్ణయించింది.

ఈ పార్టీ కార్యవర్గం మొన్న సమావేశమై ఈ నిర్ణయం తీసుకొన్నది.

త్వరలో పార్టీ జనరల్ కౌన్సిల్ కూడా ఈ నిర్ణయాన్ని ధ్రువపరిచింది.

జనతాపార్టీ 1946 వ సంవత్సరంలో సోషలిస్టు పార్టీగా అవతరించింది. 1959 లో ఇది స్వతంత్రపార్టీలో విలీనమైంది. 1963 లో తిరిగి విడిపోయింది.

ఈ పార్టీ తరపున ఇప్పుడు 37 మంది శాసన సభ్యులు. నలుగురు శాసనమండలి సభ్యులు. ఎనిమిదిమంది పార్లమెంటుసభ్యులు వున్నారు.

22 వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశం ప్రారంభం

హైదరాబాద్, జూన్ 1— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షకాలపు సమావేశం జూన్ 22 వ తేదీన ప్రారంభమై మూడు వారాలపాటు వుంటుంది.

తొలిరోజున అసెంబ్లీ, కౌన్సిల్ సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తారు.

రుమేనియా రైల్వే మంత్రి తొలగింపు

బుఖారెస్టు సమీపంలో జరిగిన ప్రమాదం ఫలితంగా

బుఖారెస్టు, జూన్ 1— బుఖారెస్టు సమీపంలో నిన్న జరిగిన రైలు ప్రమాదంలో 33 మంది మరణించిన ఫలితంగా రుమేనియా రైల్వేమంత్రి రుమిత్రుసిమురెస్కును పదవినుంచి తొలగించినట్టు రుమేనియా వార్త సంస్థ తెలియజేసింది.

బుఖారెస్టుకు అయిదుమైళ్ళ దూరంలో బుఖారెస్టు-గలాటి ఎక్స్‌ప్రెస్. మరొక రైలు ఢీకొన్నవి. తరచు రైలు ప్రమాదాలు జరగుతున్న కారణంగా మంత్రి పిస్తు చెమ్కును పదవినుంచి తొలగించారు.

ఆయన స్థానంలో రుమేనియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యుడు ఫ్లారియన్ డాలాసేను నియమించారు.

30 మంది మిజో విద్రోహుల వధ

షిల్లాంగ్, జూన్1 —మిజోకొండజిల్లా లోని దేవగిరినమీపంలో మిజో విద్రోహులకు భారతీయ భద్రతాదళాలకు మధ్య గత 16, 17 తేదీలలో జరిగిన కాల్పులలో 30మంది మిజో విద్రోహులుమరణించినట్టు ఇటీవల ఇక్కడ అధికారపూర్వకంగా సమాచారం చేరింది.

భారతీయ భద్రతాదళాలు ఎట్టి నష్టం సంభవించలేదు. రెండురోజులపాటు జరిగిన ఈ పోరాటంలో 200మందికి పైగా మిజో విద్రోహులుపాల్గొన్నట్టు తొలివార్తలు తెలుపుతున్నవి.

వాల్కాట్ కేసు విచారణ వాయిదా

మద్రాసు, జూన్ 1— అక్రమంగా సరళ రవాణా వంటి నేరాలపై అరెస్టయిన డీఎంకే వాల్కాట్, జీకేడాంబ్‌లపై కేసు విచారణను చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ వి. బలరామయ్య జూన్ 14 వ తేదీకి వాయిదా వేశారు.

మలేసియా సమస్యపై బ్యాంకాక్‌లో ఒప్పందం కుదరకపోవచ్చునట

బ్యాంకాక్, జూన్ 1—

ఇండొనేసియా, మలేసియాల మధ్య గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న అప్రకటిత యుద్ధానికి స్వస్తిచెప్పే నిమిత్తం ఒప్పందం కుదుర్చుకొనడానికి తుది ప్రయత్నంగా రెండు దేశాల ప్రతినిధివర్గాలు నేటి ఉదయం ఇక్కడ సమావేశమైనాయి.

శాంతిసంభాషణలు గత మూడు రోజులుగా జరుగుతున్నవి. ఈ సంభాషణల అనంతరం ఒప్పందానికి బదులు సాధారణమైన సంయుక్త ప్రకటనమాత్రమే వెలువడగలదని, బోగోర్ ప్రాంతానికి చెందిన ప్రధాన సమస్యను గురించి ఇందులో ప్రస్తావించకపోవచ్చునని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటారు.

గత సోమవారంనాడు ప్రారంభమైన ఈ సంభాషణలలో ఇండొనేసియా ప్రతినిధి వర్గానికి విదేశాంగ మంత్రి అదం మాలిక్, మలేసియా ప్రతినిధివర్గానికి ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్‌లు నాయకత్వం వహించారు.

ఈ సమస్యపై ఒప్పందాన్ని కుదుర్చుకొనడం అసమానాన్యపరమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇవాళ ఉదయం విదేశ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసిన థాయిలాండ్ విదేశాంగ మంత్రి థానట్ ఖోమన్ ఆ సమావేశాన్ని రేపటివరకు వాయిదావేశారు.

ఈ వివాదంపై చర్చలకు ఇక్కడ రావలసిందిగా టున్ అబ్దుల్ రజాక్‌ను ఇండొనేసియా విదేశాంగమంత్రి మాలిక్ ఆహ్వానించగలరని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

మలేసియా సమస్యలోని రెండు పోర్టుగీస్ రాష్ట్రాలు సాబా, సారవాక్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం హక్కు ప్రసాదించాలన్న ఇండొనేసియాను సంతృప్తిపరచగా వాటిపై మలేసియా సార్వభౌమత్వాన్ని గుర్తించడం ఎలా అన్న ప్రధాన సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే వున్నది.

ప్రధానంగా ఈ సమస్యపైనే మూడు సంవత్సరాల క్రితం ఇండొనేసియా ప్రెసిడెంట్ సుకార్నో మలేసియా ప్రతిపాదన విధానాన్ని అవలంబించారు.

మలేసియాను ఇండొనేసియా ఆగస్టు నాటికి గుర్తించగలదని బ్యాంకాక్ పోస్టు పత్రిక జోస్యం చెప్పింది.

మలేసియా రేడియో ప్రకటన

బ్యాంకాక్‌లో ఇండొనేసియా, మలేసియా ప్రతినిధివర్గాల మధ్య చర్చలలో అభివృద్ధి కలదని మలేసియా రేడియో కౌలాలంపూర్ కేంద్రం నిన్న పేర్కొన్నది.

ఈ సమయాన్ని ఇండొనేసియా విదేశాంగ మంత్రి ఆదమ్ మాలిక్‌తో చర్చలు జరిపిన తర్వాత మలేసియా ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్ చెప్పినట్టు అరేబియా రేడియో తెలియజేసింది.

22 వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశం ప్రారంభం

హైదరాబాద్, జూన్ 1— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షకాలపు సమావేశం జూన్ 22 వ తేదీన ప్రారంభమై మూడు వారాలపాటు వుంటుంది.

తొలిరోజున అసెంబ్లీ, కౌన్సిల్ సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తారు.

లోకంతీరు



"అసలే కరెంటు కొరతతో చస్తుంటే, అస్తమానం ఆ రేడియో ఏమిటీ?"

అనుసంధాన కర్త

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యగార్లమధ్య సామరస్య సాధనకు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి గట్టిగా యత్నిస్తున్నట్టు హైదరాబాద్‌నుంచి వార్త

కాస్ట్రో హత్యకు అమెరికన్ గూఢచారి సంస్థ కుట్ర

క్యూబా ఆరోపణ

హవానా, జూన్1 — గత ఆదివారం నాడు హవానా చేరడానికి యత్నించినలాంచీ సిబ్బంది అమెరికా గూఢచారి సంస్థ ఉత్తర్వులపై ప్రధాని కాస్ట్రోను హత్యచేయడానికి కుట్రపన్నారని క్యూబా నిన్న ఆరోపించింది.

ఆ లాంచిని క్యూబా సాయుధ దళాలు ధ్వంసం చేశాయి. క్యూబా అంతరంగిక శాఖ నిన్న ఒకప్రకటనచేస్తూ ఆలాంచీలో నురక్షితంగాబయటపడిన ఇద్దరిలోఒకరు ఈకుట్రకు నాయకులని పేర్కొన్నది. ఆయన ఈ కుట్రయాన్ని అంగీకరించారని ఆ ప్రకటనలో వివరించారు.

ఫ్లోరిడాను చేరవచ్చిన నౌకలో ప్రేల్చిన శబ్దాలాని మరుతుపాములు, చేతి బాంబులతో సహా పెద్దఎత్తున ఆయుధాలు కలవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సైగాన్ ప్రభుత్వంతో బౌద్ధ నాయకుల చర్చల వైఫల్యం

సైగాన్, జూన్ 1—

దక్షిణ వియత్నాంలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వ ప్రతినిధివర్గానికి, బౌద్ధ నాయకులకు మధ్య నిన్న జరిగిన సమావేశం ఎట్టి ఫలితాలను సాధించకుండానే ముగిసింది.

తలవనితలంపుగా జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి ప్రధాని గుయెన్‌కావోకీ నాయకత్వం వహించగా బౌద్ధప్రతినిధి వర్గానికి గుయెన్‌వాన్ థియూ నాయకత్వం వహించారు.

ఈ సమావేశం ముగిసిన తరువాత గుయెన్‌వాన్ థియూ మాట్లాడుతూ "మేము ఎట్టి ఫలితాలను సాధించలేదు" అని చెప్పారు.

తిరిగి ఇవాళ సమావేశం జరగనున్నది. నిన్న జరిగిన సమావేశంలో సైగాన్ సైనిక ప్రభుత్వం రాజీనామా చేయాలని బౌద్ధనాయకులు కోరారు. పౌరులను ప్రభుత్వంలోకి తీసుకొనడంద్వారా ప్రభుత్వాన్ని విస్తరించవేయడానికి సైనిక ప్రభుత్వం నాయకుడు అంగీకరించారు.

హ్యూ నగరంలో విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశం

హ్యూ, జూన్ 1— హ్యూ నగరంలో తిరుగుబాటు విద్యార్థులు లొంగిపోవలసిందిగా సైగాన్ ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీచేసింది. 17 సంవత్సరాల బౌద్ధ బాలిక ఆత్మాహుతి కావించుకొన్న వెంటనే ప్రభుత్వంపై ఉత్తర్వు జారీచేసింది రేడియో కేంద్రాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని, సత్వరిద్ధంగా తమవద్దగల ఆయుధాలను వదులుకోవాలని, రోడ్లమీద అడ్డంకులను తొలగించాలని విద్యార్థులను ప్రభుత్వం కోరింది.

ఈ ఉత్తర్వు నగర మేయర్ లెఫ్టినెంట్ కర్నల్ పాన్‌వాన్‌బోవాపేరిట వెలువడింది. ఈ ఉత్తర్వుకు స్థానిక శాంతిమానం ప్రకారం రాత్రి 8.00 గంటల లోపు సమాధానం పంపాలని ప్రభుత్వం కోరింది.

ఇది విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన "అల్టిమేటమ్" అని పరిశీలకులు భావిస్తున్నారు. విద్యార్థులపై కఠిన చర్యలు గైకొనడానికి ప్రభుత్వం సమాయత్తమౌతున్నట్టు వీరు భావిస్తున్నారు.

ఉత్తరవియత్నాంలో అమెరికా విమానం కూల్చివేత

హాంగ్‌కాంగ్, జూన్ 1— ఫ్రెంచ్‌హోవా రాష్ట్రంలో నిన్న ఒక అమెరికన్ విమానాన్ని కూల్చివేయడం జరిగింది. ఆంధ్రదేశంలోనే మొన్న మూడు విమానాలు కూల్చివేయబడినవి. దీనితో ఉత్తర వియత్నాంలో కూల్చివేయబడిన అమెరికన్ విమానాల సంఖ్య 1065 కు పెరిగిందని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలియచేసింది.

వియత్నాం సమస్య: జపాన్ వైఖరి

టోక్యో, జూన్ 1— వియత్నాం సమస్య విషయంలో జపాన్ తటస్థ వైఖరి అవలంబించడంలేదని విదేశాంగ మంత్రి షీనా నిన్న రాత్రి ప్రకటించారు అమెరికాతో గల రక్షణ ఒప్పందం దృష్ట్యా జపాన్‌కు కొన్ని బాధ్యతలు కలవని ఆయన అన్నారు. వియత్నాంలో పోరాడుతున్న అమెరికా సైనికులకు కొన్ని సౌకర్యాలు కల్పించవలసివుంటుందని ఆయన చెప్పారు.

పార్లమెంటరీ విదేశ వ్యవహారాల సంఘం సమావేశంలో ఒక సభ్యుడు పత్యుడు అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ దక్షిణ ఒప్పందం పరిధిలో తమ సేనలకు సౌకర్యాలు కల్పించవ సిందిగా అమెరికా కోరిన పక్షంలో దాన్ని జపాన్ త్రోసిపుచ్చజాలదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాం ఎన్నికలకు అభ్యర్థులు

సైగాన్, జూన్ 1—జాతీయ రాజ్యాంగ పరిషత్తుకు జరిగే ఎన్నికలలో కమ్యూనిజం, తటస్థవాదంపట్ల ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అనుకూలంగా వారు అభ్యర్థులుగా నిలబడకుండా నిషేధించాలని ఎన్నికల కమిషనుకు దుష్ప్రచారిస్తున్న కమిటీ నిర్ణయించింది.

ఉత్తర వియత్నాంపై పెద్దఎత్తున విమానదాడులు

సైగాన్ జూన్ 1— గత జనవరిలో ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాల దాడులు ప్రారంభించిన తర్వాత నిన్న పెద్దఎత్తున బాంబులు వేశాయి.

సింహళంలో బౌద్ధుల ఆందోళన

కొలంబో, జూన్ 1— దక్షిణ వియత్నాంలో ఇటీవల జరిగిన సంఘటనల పట్ల సింహళంలోని బౌద్ధులు ఆందోళన చెందుతున్నారు. వియత్నాంలో బౌద్ధులను కాపాడడానికి తగు చర్య గైకొనాలని వారు సింహళం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఫైదీ విద్యాసక్తి

జైపూర్, జూన్ 1— ఈ యేడాదిలో రాజస్థాన్ యూనివర్సిటీ నిర్వహించిన ప్రీ-యూనివర్సిటీ పరీక్షలో మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణుడైన ఏకైక అభ్యర్థి జైపూర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న 19 సంవత్సరాల వయస్సుగల అనిల్ కుమార్ గర్గ్ అని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇతడు ఉదయపూర్‌లోని మహారాజ కళాశాలలో ప్రీ-యూనివర్సిటీ పరీక్షలు వ్రాశాడు. పోలీసులకు సమీపంలో తోటి విద్యార్థిని హత్యచేసిన నేరంపై ఇతడికి 1963 డిసెంబర్ 19 వ తేదీన 20 సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించారు. 1964 లో హైస్కూల్ పరీక్షలో కూడా ఇతడు మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణుడైనాడు.

అనిల్‌కుమార్ పోలీసు సబ్ డివిజన్‌లోని అంగాయ్ గ్రామవాస్తవ్యుడు. పి. యు సి. పరీక్షలలో ఇతడు మొదటి డివిజన్‌లో ఉత్తీర్ణుడు కావడమేగాక, ఇంగ్లీషులో అత్యధికమైన మార్కులు సంపాదించాడు. ఈ యేడాది మూడేళ్ళ డిగ్రీకోర్సులో ప్రవేశించడానికి ఇతడు ప్రయత్నిస్తున్నాడు.

"షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలి"

శ్రీ జయప్రకాశ్ సూచన

అహ్మదాబాద్, జూన్1: —రష్యాధారణ ఎన్నికలకుముందూనే షేక్ అబ్దుల్లాను నిర్బంధంనుంచి విడుదల చేయాలని తాను లోగడ చేసిన సూచనను సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న పునరుద్ఘాటించారు.

అబ్దుల్లాను విడుదల చేయని పక్షంలో ఇండియాలో ఎన్నికలు స్వేచ్ఛా పూరితమైన వాతావరణంలో జరుగుతున్నవని ప్రపంచాన్ని ఒప్పించేఅవకాశాన్ని ఆయన కోల్పోగలరని శ్రీ జయప్రకాశ్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో చెప్పారు.

షేక్ అబ్దుల్లాకాశ్మీర్‌లో ఇప్పటికీ ప్రముఖ నాయకుడుగానే పరిగణింపబడుతున్నారని ఆయన అన్నారు. దృష్ట్యా తనకు బాగా తెలుసునని, అబ్దుల్లా జాతీయవాదే భారతదేశానికి వ్యతిరేకి కాదని, ఆయన కాశ్మీర్ జాతీయవాది అని కాశ్మీర్ పాకిస్తాన్‌లో కలిసిపోతే ఆ దేశంలో ఒక జిల్లాగా మాత్రమే మిగిలిపోగలదన్న విషయం ఆయనకు బాగా తెలుసునని అందువేత స్వతంత్రమైన కాశ్మీరును కోరుతున్నారని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని ప్రపంచంలో ఏశక్తి బలప్రయోగంతో దీన్ని మార్చ లేదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్

మద్రాసు, జూన్ 1— రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ బెంగుళూరు నుంచి స్పెషల్ రైలులో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఆయనకు సెంట్రల్ స్టేషన్‌లో తాత్కాలిక గవర్నర్ శ్రీ వి. చంద్రారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ప్రభృతులు స్వాగతం చెప్పారు.

నేడే గుంటూరుకు ముఖ్యమంత్రి రాక

బుధవారంనాడు కూడా తిరిగి పట్టణంలో కొద్దిపాటి అగ్నిప్రమాద సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, జూన్ 1—

పట్టణంలో అగ్ని ప్రమాదాలకు లోనైన ప్రాంతాలను స్వయంగా పరిశీలించే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు ఉదయం ఇక్కడకు రానున్నారు

నేటి రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరు అధికారులతో వ్యవహరిస్తున్నందుకు రేపు ఉదయంకల్లా ముఖ్యమంత్రి వల్ల మంటలను వెంటనే ఆర్పివేశారు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గుంటూరు చేరుకుంటారు.

అగ్ని ప్రమాదాలలో దగ్ధమైన ప్రాంతాలను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలిస్తారు.

అంతకు మునుపే నేడు పట్టణంలో ఎట్టి అగ్నిప్రమాదం సంభవించలేదు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి కె కె. వడనియార్, ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీరు కూడా పట్టణంలో వున్నారు.

అగ్నిజ్వాలలు తీవ్రతరమవుతున్నాయని పెట్రోలు కారణంగా పట్టణంలో పెక్కుచోట్ల కరెంటు స్తంభాలు పడిపోయి మంటలు వ్యాపించడం వల్ల ప్రజలు వాటిని తిరిగి బాగుచేస్తున్నారు.

రైలుపేటలో స్వల్ప అగ్ని ప్రమాదం

నేటి ఉదయం పట్టణంలోని ఒక పూరిగుడిసెకు నిప్పు అంటుకున్నది. అయితే ప్రజలు దీనిని తక్షణమే ఆర్పివేశారు.

1966 జూన్ 2 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి
చతుర్దశి : సా 2.00 నిరాత : ఉ 9.19
వర్జ్యం : సా 1.17 నుంచి 2.52 వరకు

1966 జూన్ 3 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
జ్యేష్ఠ పూర్ణిమ
పూర్ణిమ : సా 1.10 అనూరాధ ఉ 9.08
వర్జ్యం : సా 2.43 నుంచి 4.25 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శాస్త్రి సేవా నికేతన్

దారిద్ర్యంతో, అవిద్యతో, అజ్ఞానంతో, వైద్యంవంటి ప్రాథమిక సదుపాయాల కొరతతో పీడితులవుతున్న భారత ప్రజల ఉద్ధరణకు ప్రభుత్వాలెంత చేసినా ఇంకా చేయవలసినది వుంటూనే వుంటుంది; ఎన్ని స్వచ్ఛంద సేవాసంస్థలున్నా మరికొన్నిటి అవసరం వుంటూనే వుంటుంది.

అందుచేతనే, తనకు తోచిన రీతిలో తాను భారతీయ గ్రామీణ ప్రజల సముద్ధరణకు పాటుపడాలని శ్రీమతి లలితాశాస్త్రికి కలిగిన ఆలోచన ఎంతైనా శ్లాఘనీయమైనది. తన భర్త స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి పేరిట ఒక సేవానికేతన్‌ను ఆమె స్థాపించారు; దానికి ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశాభ్యుదయానికి తన జీవితాన్ని ధారవోసిన శ్రీ శాస్త్రిపట్ల మన గౌరవ ప్రపత్తులను ప్రకటించడానికి, అదే ఆశయంతో ఆయన సతీమణి నెలకొల్పిన సేవా సంస్థకు ప్రోత్సాహ మివ్వడంకంటె సముచిత మార్గం ఏమి వుంటుంది?

శాస్త్రి సేవానికేతన్ కొందరు కార్యకర్తలకు శిక్షణ నిచ్చి, వారిని గ్రామాలలో నియమిస్తుంది. వారిద్వారా గ్రామీణులలో విద్యావ్యాప్తికి, సాంఘిక చైతన్యాభివృద్ధికి పాటుపడుతుంది; తమ సమస్యలను తామే పరిష్కరించుకొనే మనస్తత్వం వారిలో పెంపొందేట్టు కృషి చేస్తుంది. ఈ ఆశయాలు ఎంతైనా మెచ్చదగినవి.

సేవానికేతన్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కేంద్రమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ చెప్పినదాన్నిబట్టి సంస్థ కార్యకర్తలకు ఉపరి పోషణకు అవసరమైన ప్రతిఫలం కూడా వుంటుంది. ఇదికూడా ఈ కార్యక్రమంలో ఎంతైనా మెచ్చదగిన అంశం.

ప్రజాసేవవంటి ఉత్తమోద్దేశం కోసం పనిచేస్తున్నవారైనా కేవలం గాలి పీల్చి, నీరు త్రాగి, ఆశయాలు నెమరువేస్తూ జీవించలేరు, వారికి సయితం తీరవలసిన ప్రాథమిక జీవితావసరాలుంటాయి. వారిని నియోగించే సంస్థలు వారు చేస్తున్న సేవకు ప్రతిఫలం ముట్టచెప్పడంలో తప్పేమీ లేకపోగా, అది కనీసపు కర్తవ్యమే కాగలదు.

ఉదాహరణకు సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ, సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటీవంటి సేవాసంస్థలలో ఇదే సూత్రం మొదటినుంచి పాటించబడుతున్నది. ఈ కారణంచేత నే కావచ్చు, వాటి సభ్యుల నియమబద్ధ ప్రవర్తన, నిజాయితీ నేటికి చెక్కుచెదరకుండా వున్నది. బ్రిటన్, అమెరికాలవంటి పాశ్చాత్య దేశాలలో మిషనరీలకు జీతాలిచ్చే ఆచారంకూడా ఇట్టిదే; అయినా, వారి సేవానిరతికి ఎట్టి లోపం రాదు. బ్రిటన్‌లో రాజకీయ పక్షాలు సయితం ఆయా నియోజకవర్గాలలోని తమ ఏజెంట్లకు జీతాలిచ్చే సంప్రదాయం వున్నది.

ఇదే పద్ధతిని కాంగ్రెసు సంస్థకూడా మొదటినుంచి అనుసరించివుంటే దాని ప్రస్తుత చరిత్ర మరొక రీతిగా—ఇప్పటికంటె లోపరహితంగా—వుండేదేమోనని అపిచక మానదు. 1920 లో గాంధీజీ "తిలక్ స్వరాజ్య నిధి"కి ఒక కోటి రూపాయలను ప్రోగుచేయడమైతే జరిగింది. కాని కాంగ్రెసు కార్యకర్తలకు జీతాలివ్వడం మంచిదని కొందరు చేసిన సూచనను ఆయన తిరస్కరించారు. దేశ భక్త్యావేశంతో ఆనాడు స్వాతంత్ర్య సమరంలో దుమికిన పెక్కుమంది సామాన్య మధ్యతరగతివారు; వృత్తులు, ఉద్యోగాలు, చదువులు మానుకుని ఉద్యమంలో చేరినవారు. ప్రజాసేవలో తమ కొద్దిపాటి ఆస్తిపాస్తులు కర్పూరప్రాయంగా హరించిపోగా, ఉదరపోషణార్థం వారు దేశంపైపడి వారిని వీరిని ఆశ్రయించవలసి వచ్చింది; రకరకాల మార్గాల ద్వారా ధనసంపాదన చేయవలసి వచ్చింది. ఈనాడు సర్వత్రా నైతికమైన విలువలు పడిపోవడానికీ, కాంగ్రెసు వాదులలో నిజాయితీ సన్నగిల్లడానికీ, వారి స్వలాభాపేక్ష పెచ్చుపెరగడానికీ బీజాలు ఆనాటి సంస్థ నిర్వహణ విధానంలోనే వున్నవని చెప్పవచ్చు. దేశాన్నికై సర్వస్వాన్ని త్యాగంచేయాలన్న కఠోర సూత్రాన్ని పట్టుకు వ్రేలాడకుండా, కార్యకర్తకు కొద్దిపాటి జీతాలనైనా ఆనాడు ఏర్పాటుచేసివుంటే, కాంగ్రెసు సంస్థ నేటికంటె కళ్మషాహితంగా వుండేదేమో.

అత్యుత్తమాదర్శాలతో నెలకొన్న శాస్త్రి సేవానికేతన్ అనుసరించబోతున్న పద్ధతిని ఇకనైనా కాంగ్రెసు అవలంబిస్తే, మంచిదికాదా!

బ్యాంకాక్ చర్చలు

ఇండోనేసియా, మలేసియా విదేశాంగ మంత్రుల మధ్య మూడు రోజులుగా బ్యాంకాక్‌లో జరుగుతున్న చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. రేపో, మాపో ఈ చర్చల పర్యవసానంపై ఒక సంయుక్త ప్రకటన వెలువడవచ్చు. ఈ చర్చలు పూర్తిగా ఫలించిన పని వచ్చిన తొలి వార్తలకు భిన్నంగా కొన్ని ముఖ్యాంశాలపై ఉభయ వర్గాల మధ్య అభిప్రాయ భేదాలు తొలగలేదని మలి వార్తలు చేరాయి.

సంయుక్త ప్రకటన ఏ రూపంలో వున్నప్పటికీ, "నీ అంతు తేలుస్తాను సుమీ!" అన్న బెదరిపు ధోరణిని ఇండోనీసియా విడనాడి, "మన తగాయిదాను చుట్టుకునే దారి చూద్దా"మనే ధోరణికి అది రావడం ముదావహం.

మలేసియా సమాఖ్యలో భాగాలైన సారవాక్, సాబాలు తమవన్న వాదనను ఇండోనీసియా ప్రారంభించి, ఆ వాదాన్ని "మలేసియా అణచివేత" ఉద్యమంకింద మార్చడంతో కడచిన మూడు సంవత్సరాలుగా ఆగ్నేయఆసియాలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

అభిప్రాయ భేదాలను పూర్తిగా—వెంటనే— తొలగించుకొనడం సాధ్యం కాకపోవచ్చు. అయినా, మనసు వున్నవారు మార్గం పుడకపోదు. పోరు ద్వారా కాక, పొందు ద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకొనాలన్న సత్సంకల్పం ఉభయ పక్షాలకు వున్నప్పుడు నేడు కాకపోతే రేపైనా ఒప్పందం కుదరకపోదు.

వృథా వ్యయం

"రాజుల సొమ్ము రాళ్ల పాలు" అని సామెత. ఈనాడు రాజులు లేరు కనుక, "ప్రజల సొమ్ము ఫైళ్ల పాలు" అని ఈ సామెతను మార్చవచ్చు.

పూర్వం రాజుల సొమ్ము కనీరం రాళ్ల పాలైనా అయ్యేది. ఆ రాళ్లు గుడుల రూపంలో, గోపురాల రూపంలో, శత్రు దుర్భేద్యమైన కోటల రూపంలో, అద్భుత రాజప్రాసాదాల రూపంలోనైనా పదికాలాలపాటు నిలిచేది. ఆ సొమ్ము కళాపోషణకైనా సద్వినియోగమయ్యేది.

ఈనాడు అలా కాదు. ప్రజల సొమ్ము ఎందుకూ పనికిరాని చిత్తుకాగితాల పాలైపోతున్నది.

దీనికి ఉదాహరణగా కోర్బా ఎరువుల కర్మాగారాన్ని చూడవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని అనుమతించక పోతుందా అనే ధీమాతో ఫ్యాక్టరీ కార్పొరేషన్ దానిపై పని ప్రారంభించింది. ఇప్పటికి కోటి రూపాయల ఖర్చుతో కొంత వరకూ జరిగింది. ఇప్పుడది లాభసాటి కాదనే సాకుతో ఆర్థిక మంత్రిత్వ శాఖ దాన్ని తిరస్కరించాని ఆలోచిస్తున్నదట.

ఈ విధంగా ఎన్ని స్కీములు, ప్రాజెక్టులపై వృథా వ్యయం జరుగుతున్నదో! ప్రాజెక్టుల మంచి చెడ్డల పరిశీలనకు నిపుణులను నియమించడం, వారి నివేదిక ఆ దిన తరువాత దాన్ని బుట్ట దాఖలు చేయడమో, లేక ఏళ్ల తరబడి ఫైల్స్‌లో భద్రపరచడమో—ఈ విధంగా ఎన్ని కమిటీలు, సబ్ కమిటీలు, కమిషన్లపై ఇప్పటివరకు ఎంత ధనం వృథా అయినదో లెక్కలు వేయడం ఎవరి తరం?

రాజధానిలో....

అద్దెకొంపలలో నివసించేవారి అగచాట్లు; పనికిమాలిన వస్తువులతో అపూర్వ వినోదసృష్టి

"త్రుంచిన దెందము కందును
పలికిన నోరెల్ల పొక్క..."

...అటువంటి విలయానల భారి యెడ వేసవి వీచెనో అంటూ ఏనాడు ఎన్నో చోటుని కవిత వర్ణించిందో కాని, ఈనాటికి ఆ వేసంగికి ఆకర్షకత్వం పోలేదు. రాజధాని వేసంగి వచ్చి వేగిపోతోందంటే అతిశయోక్తికాదు.

వడగాడ్పులు, చలివేంద్రాలు, కీకలకు వట్టి వేళ్ళ తడికలు వేసవికాలంతోపాటు రాజధాని పౌరులకు ప్రతిసంవత్సరం తప్పనిసరి అనుభవాలే అయినా ఈ సంవత్సరం మాత్రం ఎండల తాపం భరింపశక్యంకానిదిగా వున్నది. తలుచుకున్నకొద్దీ "వెందం" కుందేట్టుగా వుంది.

కెల్లవారి ప్రొద్దు దాటెదు ప్రాంతవరికే వేడిగాడ్పులు ప్రారంభమవుతున్నాయి. మాడ్పుడు నెత్తిమీదకి వస్తేనే కి వీధులలో జనసంచారం వల్లబడిపోతున్నది. ప్రొద్దుగ్రుంకినా గాడ్పులు తగ్గడంలేదు. ఇదివరలో హోరుగా, రేగిగా రాత్రి ఎనిమిదింటి వరకు వేస్తూనే వుంటున్నవి.

తడి పుడిసేమకొని అపీసులు పనిచేస్తున్నాయి. గాడ్పు బాధలేకపోయినా, ఉక్కపోతలోనే వుండే గమస్తాల బాధ అంతా ఇంతా కాదు. ఫ్యాన్‌లు పనిచేయవు-పవర్ కట్‌గా మరి!

మందు వేసంగి,"పవర్‌కట్"-అనే బయట పడుకునే వసతులేని "కిరాయిదార్ల" బాధలు మరీఎక్కువగా వున్నాయి. పవర్‌కట్ సమయంలో ఫ్యాన్‌లు వినియోగించడాన్ని గురించి "కిరాయిదార్ల"కు, ఇంటి యజమాన్లకు పోట్లాటలు బాగా సర్వసాధారణంగా నిత్యం జరుగుతున్నాయి.

కిర్జయించిన "కోబా" కంటె ఎక్కువ విద్యుచ్ఛక్తిని వినియోగించుకుంటే, విద్యుచ్ఛక్తి పరిమాణం అవుచెయ్యడమే కాకుండా, కోటాన్నమించి వినియోగించుకొన్న యూనిట్లపై భారంగా పెనాల్టి వేయడం జరుగుతుంది కిరాయిదార్లకు ప్రత్యేకంగా మీటర్లవుంటే పరేషానే లేని వందల్లో పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ఇటి యజమానులు కిరాయి దార్లను విద్యుచ్ఛక్తి కింద అధికంగా డబ్బుకట్టమని బాధిస్తున్నారు.

అద్దెకున్నవారికి ప్రత్యేకంగా మీటర్లు వున్న వందల్లో కూడా ఇంటి యజమానులు "అంతిమ", వినియోగదారులు పెట్టి కిరాయిదార్లను బాధిస్తున్నారు. విద్యుచ్ఛక్తి పొదుపుగా వాడుకోవాలి కాబట్టి, ఒక ఇంటి యజమాని రాత్రి అయి, ఎనిమిది కొట్టేటికి గంట కొట్టివెట్టు మెయిన్ అనిపేరుపడ, అందుకని ఆ ఇబ్బందికున్న వారందరు పీడించికే అన్నం తినేవి వంటకు పర్దకోవాలట. అన్నం అయిన రోజు కొవ్వొత్తులు పట్టుకుని అన్నందగ్గర కూర్చోవాలట!

రాజధానిలో మాడుపేవలో నీటియెద్దడి పడగతి పరేషరి. గత జూన్‌లోనే మంజీరా నీరు నంచి పగరానికి నీళ్ళు వస్తాయి అవుతాయని నగర పౌరులు ఎదురు చూశారు. కాని, అవి రాలేదు. అలా రాటంతో, డిసెంబర్ కూడా వెళ్ళిపోయింది. వచ్చే జూన్ నెల వస్తోంది, రాజధాని పౌరులు నీటి సమస్య సంతృప్తికరంగా పరిష్కారమయ్యే మార్గం కనిపించడంలేదు.

ఈసారి వడగాడ్పులకు వల్లకుంట చిక్కిడ పల్లి హిమాయత్ నగర్, నల్లగుట్ట లాంటి పల్లపు ప్రాంతాల బావులలో కూడా నీళ్ళు ఎండిపోయాయి. నగరంలో కొన్ని ప్రాంతాలలో పురపాలక సంఘంవారు లారీల ద్వారా నీళ్ళు సరఫరా చేస్తున్నారు.

ఈసారి వేసంగి ఇంతవరకు రంగారెడ్డిగా కి కారణం, నగరంలో చాలాచోట్ల కొత్త కాలనీల కోసం నేల్లు కొట్టివేయడం ఒకటి కావచ్చునని కమిషనర్ అజిత్‌సింగ్ ఒక సందర్భంలో తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

వెలుతుర్నున్నకొద్దీ కారణాలు లభిస్తాయి దొంగతనాలవి టాయి.

అయితే, ఈ వేసంగిలో ఒక్క సుఖం వీమిటంటే, ముందు రోజుల మాదిరిగా కాకుండా, మొజంజాహీ మార్కెట్టుకు వెళితే కంగిన పర్లి మామిడి పండ్ల మాత్రం పుష్కలంగా దొరుకుతున్నాయి. ఇన్నాళ్ళుగా ఈ హైదరాబాద్ రకాలే దొరికేవి. ఇప్పుడు బంగినపల్లితో పాటు, నూజివీడు రసాలు కూడా దొరకుతున్నాయి.

ఇది మాత్రం కాస్త సమధానంగా వున్నది.

కళాప్రష్ట

కిరిగిపోయిన అద్దం ముక్కలు, పగిలిపోయిన గ్రామఫోన్ రికార్డులు, దంతం ముక్కలు ఇంతువుల కొమ్ములు, పిట్టల ఈకలు, కొబ్బరి పుల్లెంకలు, గుండీలు,గురివిందగింజలు, కేర్లు,వంగల కర్రలు, పిచ్చి పిచ్చి అడ్డదావ్వలు-వీటినే, ఈ పనికిమాలిన వస్తువులనే తీసుకుంటాడు శ్రీ మదుసూదన్. వీటితోనే తన హస్తకళా నైపుణ్యాన్ని ఇతరేసి అపూర్వ కళాసృష్టి కావిస్తాడు. తాను తయారుచేసిన నూరు కళాఖండాలను మొన్న రాజధానిలో ఆయన ప్రదర్శించాడు. పెద్దలందరు ఆయనను "కళాప్రష్ట" అని మెచ్చుకొన్నారు.

ముళ్ళపంది వంటిమీదున్న ముల్లు తెచ్చి, బ్లేడుతో పదును చేసి, కలంగా వుపయోగిస్తే: జింకకొమ్ము ముక్కతెచ్చి నాగలిదువ్వ ఆకారంలో ఒకపెట్టె చెక్క ఇంక్‌స్టాండ్ చేస్తే: కోడికాలు ఎముకముక్కను సన్నగా పదునుచేసి పైన చెప్పిన కలం పెట్టుకునేందుకు స్టాండ్‌గా చేసి, ఆ ఇంక్‌స్టాండ్‌కు బిగిస్తే: ఎదిన పెద్ద సీసబాదంకాయను సిరాబుడ్డిగా దొల్లడేసి ఆ స్టాండుకు బిగిస్తే-అందానికి అందం, పదును, ముతుకు సదును, లేత పదును, సదును, గరుకుదనం అద్భుతంగా వర్ణాంచేశారు ఆకృతి మేరవింపు శ్రీ అంబేద్కర్ చేసిన ఆ ఇంక్‌స్టాండ్‌తో ప్రకటిస్తూ వుంటేనాకి విలువకట్టలేమని పించింది.

అలాగే ఆయనచేసిన ప్రతి వస్తువు అపూర్వ భావాలను ప్రతిపాదించింది.

పిగిన చిన్న కొమ్మను ఎండకట్టి పాలిష్ చేసిన దేవదారు చెక్కకు బిగించి, ఏదో ఒక ఆకారం ఉంటంగా ముందిడుగు వేస్తూ వున్నట్టు శ్రీ అంబేద్కర్ నూదన చేశాడు. ఇది ఆధునిక కళాసృష్టికి మరొక కొత్త పద్ధతి.

కొబ్బరిచిప్పను రాటెలకు ఆకారంలో చెక్కి, ఎండిన కొమ్మకు ఆకర్షించాడు ఆ కొబ్బరిచిప్ప లో పట్టుపొడి పోసుకుని టేబుల్‌మీద పెట్టుకోవచ్చు.

పేకకాగితాలను సమానంగా నిలికి, పాలిష్ చేసిన దేవదారుచెక్కకు బిగించి అద్భుతంగా మరొక కళారూపాన్ని సృష్టించాడు.

గుండుసూదులు, దువ్వెనలను కూడా ఆయన వుపయోగిస్తాడు

ఒక ఏనెత పేపిటడేసి వస్తువులు ఆయన రంగులు వారడు. స్వరహాగా వాటికన్న రంగులనే ఆయన కొత్త కొత్తగా మేళ పాడు. చిత్ర విచిత్రంగా ఆకృతి కల్పించినప్పటికీ అ దాడి దిద్దుతాడు.

ఆయన ఉపయోగించేవన్నీ "వేస్ట్ మాటీరియల్" [వేస్టు మెటీరియల్] వస్తువులే.వినపుగాయడానికి వుపయోగించే ప్లేటుకూడా వాడి పారేసిన ప్లేటే

ఆయన ఉద్యోగరీత్యా టెలిఫోన్ ట్రాఫిక్ సూపర్‌వైజర్. రావి, ఆకర్షి కళలమీద. దీక్షి పెంగ్‌మీద. అందుకే ఆయనకు ప్రమోషన్లు రాలేదు రిపార్టుమెంటల్ టెస్టులు చదవడానికి ఆయనకు వ్యవధిలేదు.

కాస్త ఏడు సంవత్సరాలపాటు మాత్రం అదే ఆలోచనగా తన కళాసాధన చేశాడు. చివరికి విజయం పొందాడు. నూరింటికిపైగా పోలిక లేకుండా కళావస్తువులను సృష్టించాడు. దానినే పోతావుండే అందంగా మల్లు కనిపించినా సరే దానిని ఆయన వాడుకుంటాడు.

బొంబాయిలో జహాంగీర్ గ్యాలరీలో ఆయన ఏర్పాటుచేసినప్రదర్శనాన్ని పెద్దలుమెచ్చుకున్నారు.

హైదరాబాద్‌లో సాలార్‌జంగ్ మ్యూజియమ్‌ను వారంరోజులపాటు దర్శించడానికి ఆయన ఇక్కడికి వచ్చారు.

ప్రభుత్వ సహాయం లభిస్తే తాను అవలంబించిన పద్ధతితో ఒక పరిశోధన కేంద్రాన్ని తెరవాలని. మరికొందరికి అది తోడింపజేయాలని ఆయన కోరిక. ఈలోగా జపాన్ వెళ్ళి అక్కడ కూడా తనలాగే వేస్ట్ మెటీరియల్‌తో కళావస్తువులన్నిస్తున్న కళాకారులను కలుసుకోవాలని కూడా ఆయన అనుకుంటున్నాడు.

పరిపయస్సు మంతి అయిన మాతృభావ, పూనావాసి.

—సుబ్బారావు

విజయవాడను విషాదవిహ్వలం చేసిన అగ్నిప్రమాదాలు: సంగ్రహ సమీక్ష

రోహిణీ కార్తెలో మండుటెండలు సహజమైనా ఈ సంవత్సరం ఈ కార్తె ప్రవేశించడానికి సుమారు 20 రోజుల ముందు నుంచి ఎండలు తీక్షణరూపం ధరించి నివులు కురిపించాయి. దానికితోడు విజయవాడ పట్టణంలోను, తాలూకాలోను కనివిని ఎఱగని స్థాయిలో అగ్నిప్రమాదాలు చెలరేగి మొత్తం 26 మందిని పొట్టను పెట్టుకున్నాయి.

మే నెలవరి తేదీనుంచి నెలాఖరువరకు వరసగా అగ్నిప్రమాదాలు వరుసగా మధ్య నాలుగు రోజులు మినహా సంభవించాయి.

నెలవ తేదీన కృష్ణలంకలో 134 ఇళ్ళు దగ్ధం కావడంతో ఈ ప్రమాదాలు ప్రారంభమైనాయి. అదే రోజున మద్దూరు తూర్పు పాలెంలో 101 ఇళ్లు, పెనమలూరులో 426 ఇళ్లు దగ్ధమైనాయి ఈ ప్రమాదంలో పెనమలూరు దాదాపు నేలమట్టమయిందనే చెప్పవచ్చు.

మరునాడు విజయవాడలో అగ్నిజ్వాలలయతాండవం చేశాయి. భ్రమరాంబపురంలో 518 ఇళ్ళు,ప్రయివేటుపేటలో 290, సూర్యారావుపేటలో 86, విజయటాకీస్ ప్రాంతంలో 76, దుర్గాఅగ్రహారంలో 163, బాలాజీపాలెంలో 127, చుట్టుగుంటలో నాలుగు ఇళ్లు దగ్ధమయాయి కృష్ణలంకలోని భాస్కరరావుపేటలో 818 ఇళ్ళు దగ్ధంకావడంతో కృష్ణలంక బాలాపరకు బూడిద పాలయింది.

11వ తేదీ ప్రమాదాలలో అస్తిత్వం విశేషంగా వుండడంతోపాటు ప్రాణనష్టంకూడా ఎక్కువగా జరిగింది. మరునాడు మాచవరంలో 14 ఇళ్ళు దగ్ధమయాయి.

13వ తేదీన విజయవాడలో ఏడుచోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి మొత్తం 33 ఇళ్ళవరకు అగ్నికి ఆహుతి అయ్యాయి.

14 వ తేదీన పటమంటి ప్రమాదాలు లేకపోయినా, 15వ తేదీన బాడవపేటలోని ఒక ఇల్లు తగలబడింది.

16వ తేదీన చుట్టుగుంటలో మూడు ఇళ్లు తగులబడ్డాయి. తాలూకాలోని గ్రామాలైన కానూరు, పమిడిపాడులో ఆదేరోజున కానూరు 19 ఇళ్లు, పమిడిపాడులో 18 ఇళ్లు తగులబడ్డాయి. 18వ తేదీన కానూరులో తిరిగి రెండు ఇళ్లు, మాచవరంలో అరు ఇళ్లు తగులబడ్డాయి.

వరి రోజులలోనే రెండుసార్లు అగ్నికి ఆహుతి అయిన కృష్ణలంకలో 21 వ తేదీన తిరిగి 18 ఇళ్ళు తగలబడ్డాయి. 23 న కమ్మరపాలెం విద్యాధరపురంలో అరు ఇళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయి.

విజయవాడ ప్రజలను మరింత భీతావహులను చేసిన అగ్నిప్రమాదాలు 28 తేదీన సంభవించాయి. ఆ రోజున మొగల్రాజపురం బాగా దెబ్బతిన్నది మొత్తం 37 ఇళ్లు కాలిపోయాయి. గాంధీనగరంలో మరి 112 ఇళ్లు పోయాయి. అరండల్ పేటలో 54 ఇళ్లు, కేదారేశ్వరపేటలో 47 ఇళ్లు, గొల్లపాలెంలో 47 ఇళ్లు, పటమట భవానీపురంలో ఒక ఇల్లు తగులబడింది.

అదే రోజున పటమటలో 39 ఇళ్ళు కేవరపల్లి గ్రామంలో 37 ఇళ్ళు పోరంకిలో ఒక ఇల్లు దగ్ధమయాయి.

25 వ తేదీన లబ్బీపేటలో రెండు ఇళ్ళు అగ్ని ప్రమాదానికి గురయాయి.

అదే రోజున తుమ్మపుల్లలో 10 ఇళ్ళు తగులబడ్డాయి. కేవరపల్లిలో ఒక ఇంటికి నిప్పంటుకొని కొంత భాగం దగ్ధమయింది

26 వ తేదీన విజయవాడలో మూడు చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి అరు ఇళ్లు తగులబడ్డాయి. కేదమూరులో 28 ఇళ్ళు, పటమటలో మూడు ఇళ్ళు దగ్ధమయాయి.

27 వ తేదీన కంకిపాడులో అరు ఇళ్ళు 28 వ గుణదలలో అయిదు ఇళ్ళు తగులబడ్డాయి.

మళ్ళీ రెండు రోజులపాటు విజయవాడలోనే అగ్ని ప్రమాదాలు ఉధృతరూపం దాల్చాయి. అజిత్‌సింగ్‌నగర్‌లో 29వ తేదీన 132,మరునాడు 41ఇళ్ళు తగులబడ్డాయి, 30వ తేదీన కృష్ణలంకలో తిరిగి 119 ఇళ్ళు సత్యనారాయణపురంలో 114 ఇళ్లు, మరికొందరోల్లు రెండిళ్లు తగులబడ్డాయి. ఆదేరోజున విజయవాడ కానూరు తాలూకాలోని [illegible]లో 36 ఇళ్లు, ఎనమలకుదురులో ఒక ఇల్లు దగ్ధమయాయి.

సుమారు 21 రోజులపాటు దాదాపు విడవకుండా జరిగిన అగ్నిప్రమాదాల ఫలితంగా విజయవాడలో పాకలు, వక్కా ఇళ్ళు అన్నీ కలసి మొత్తం మూడు వేలకు పైగా దగ్ధమయాయి. తాలూకా గ్రామాలలో సుమారు ఏడువందల ఇళ్లు దగ్ధమయాయి. పెనమలూరు వీటి పరిధిగా పేపనస్థం సంభవించింది. మొత్తం 423 ఇళ్ళు అక్కడ దగ్ధం కావడంతో అస్తి నష్టంకూడా చాలా ఎక్కువగా జరిగింది. ఆరు గురు వ్యక్తులు మరణించారు.

అగ్ని ప్రమాదాల ఫలితంగా విజయవాడలో దగ్ధమయిన గృహాలు యజమానులతోపాటు అద్దెకుంటున్న 2 657 కుటుంబాలవారు కూడా నిర్వాసితులయారు.

ప్రభుత్వ సహాయం

అగ్నిప్రమాదాలకు గురయిన ఇళ్ళ యజమానులకు కొన్ని సందర్భాలలో వాటిలో కాపురం వుంటున్నవారికి కూడా ప్రభుత్వం తక్కువలో సహాయాన్ని అందజేసింది. ఈ సహాయం కింద 25 వ తేదీవరకు పట్టణంలో 28,720 రూపాయలను ప్రభుత్వం బాధితులకు అందజేసింది.

తాలూకా గ్రామాలలో బాధితులకు సహాయంగా 22 వేలరూపాయలకు పైగా మొత్తం పంపిణీ చేశారు.

అగ్నిమాపకదళ కృషి

పదవ తేదీ నుంచి 31 వ తేదీ వరకు అగ్నిమాపక దళానికి 138 పిలుపులువచ్చాయి. వీటిలో 114 పిలుపులు పట్టణంలోని సంఘటనలకు సంబంధించినవి. 24 పిలుపులు తాలూకాలోని ఇతరచోట్లనుంచి అగ్నిమాపక దళ సహాయాన్ని కోరుతూ వచ్చాయి.

మొదటి రెండు రోజులలో ఫైర్ ఇంజన్ సంఖ్య తక్కువగా వుండడంవల్ల,ప్రమాదాలు తీవ్రత ఎక్కువగా వుండడంవల్ల పని వత్తిడి కి అగ్నిమాపకదళసిబ్బందికి లేకపోయాయి కుదుటు, విజయవాడనుంచి ప్రధాన కేంద్రాలకు ఎక్కువ సంఖ్యలో ఫైర్ ఇంజన్లు వుండవలసిన అవసరతను ఈ సంఘటనలు కలుగచేస్తున్నాయి.

కొద్దిరోజుల తర్వాత ఇతర ప్రాంతాల నుంచి అదనంగా దొమ్మిది ఫైర్ ఇంజన్లను, అదనపు సిబ్బందిని రప్పించడంతో అత్యధిక జరిగిన ప్రమాదాలు విషమ రూపం ధరించకుండా నిరోధించడం సాధ్యమయింది ప్రమాదం ప్రారంభమైనే తడవుగా అగ్నిమాపకదళాలవారు ఆయా ప్రాంతాలకు వెళ్ళి కణాలలో సంసిద్ధమయి మంటలపైకి కిరణకంతో అగ్ని వ్యాప్తిని నిరోధించడం జరిగింది. ఒక్కొక్కరోజున క్షణం విరామం లేకుండా మండుటెండలలో పోరాడి, సేవా దీక్షతో తిండి తినడానికి కూడా విరామం లేకుండా పనిచేసి అగ్నిమాపకదళం పనిచేసింది. అధికారుల కృషి ప్రశంసనీయం.ఈక్లిష్టకాలంలో హైదరాబాద్ అగ్నిమాపకదళాధికారి సివిల్ డిఫెన్స్ రీజనల్ డైరెక్టర్ శ్రీ ఎన్.వి. హుస్సేన్, డివిజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎస్.కె.ఎన్ ప్రకాశరావు, అసిస్టెంట్ డివిజనల్ ఫైర్ ఆఫీసర్లు శ్రీ వి. భరతరావు, శ్రీ బుచ్చిరాజు, శ్రీ ఆంజనేయులు సారథ్యం వహించారు.

రెవెన్యూ అధికారుల కృషి

జిల్లాకలెక్టర్ శ్రీ జయకరి పి జాన్సన్ జిల్లా కలెక్టరు శ్రీ రాజారి, తహసీల్దార్ శ్రీ కె వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వారి సిబ్బంది, గ్రామ కరణాలు,ముఖ్యులు అన్ని విధాలుగా సహాయపడ్డారు.

రక్షకభటుల సేవ

సుమారు అరవందలమంది రక్షకభటులు విజయవాడ పట్టణంలో రాత్రింబవళ్లనుండ బెందలలో,వడగాడ్పులలో వీధివీధులకాలనీలకాయడం. వీరితోపాటుగార్డులు కూడా సహకరించి పనిచేయడం జరిగింది. వీరి కృషి ప్రజల దృష్టిని ఆకర్షించి ది.

21 రోజులుగా చెలరేగిన ఈ విలయాగ్నికీలలో మొత్తం 3 724గృహాలు పరిపూర్ణంగా దగ్ధమయాయి. 6 824 కుటుంబాలవారు నిర్వాసితులయారు. 23 మంది దుర్మరణం చెందారు. అస్తిపాస్తుల నష్టం సుమారు పదిలక్షల మేరకు జరిగింది. ప్రభుత్వం తాత్కాలికంగా లక్ష రూపాయలు నిధి ది. సుమారు రెండు వేల్లు ఈ అగ్నిప్రమాదాలు జరిగాయి.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 1— విజయవాడ పట్టణంలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 107 డిగ్రీలు.

జెనీ-9 ప్రయోగపన్నాహాలు పరిసమాప్తి

కేప్‌కెనెడీ జూన్ 1—జెనీ-9 లో పనికను ప్రయోగించడానికి చేస్తున్న సన్నాహాలు పూర్తి అయ్యాయి.

మూడు రోజులపాటు రోదసియాత్ర జరపగల ఈ నౌకను నేడు రాకెట్టుకి పంపనున్నారు.

అంతరిక్ష నౌకల సమాగమాన్ని సాధించడానికి అమెరికా నిర్వహించనున్న ప్రయోగంలో ఇది రెండవది

పైలట్ థామస్ స్టాఫర్డ్ నౌకల సమాగమాన్ని సాధించడానికి ప్రయత్నిస్తాడు

మరొక రోదసీ యాత్రికుడైన కెర్నన్ అంతరిక్షంలో రెండువందల డెబ్బయి నిమిషాలపాటు వరకు సాగి చరడానికి కూడా ఏర్పాట్లు జరిగాయి.

బస్తర్ రాజు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

వైద్య నిపుణుల ప్రకటన

లోపాల్ జూన్ 1—బస్తర్ సంస్థానాధీశుడు మహారాజ విజయచంద్ర భంజదేవ్ ఆరోగ్య పరిస్థితి పూర్తి క్షీణించినదని పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని ఢిల్లీకు చెందిన ప్రత్యేక విమానంలో జగదల్‌పూర్ చేరుకున్న ఢిల్లీ వైద్యులు ఆయన ఆరోగ్యాన్ని పరీక్షించిన తర్వాత తెలియజేశారు.

మహారాజు ఆరోగ్యాన్ని పరీక్షించిన వైద్యులు డాక్టర్ బ్రోసింగ్, డాక్టర్ టాండన్, డాక్టర్ సక్సేనాయిన్ వీరు పిన్న మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో జగదల్‌పూర్ వెళ్ళారు. కాలవాతావరణం సరిగా లేనందున విమానం నేటి ఉదయానికిగాని చేరుకోవలేదు. వైద్యులు నేటి సాయంత్రం ఢిల్లీకి తిరిగి వెడుతున్నారు.

16 సమితి కార్యాలయాల మార్పు

మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 1— రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 16 వ పంచాయతీ సమితి ప్రధాన కార్యాలయాలను ప్రజలకు పరిచయ అందుబాటులో వుండే ప్రాంతాలకు మార్చడానికి రాష్ట్ర మంత్రి వర్గం నేడు నిర్ణయించింది.

ప్రజల సౌకర్యాన్ని దృష్టి

శ్రీకాకుళం, విశాఖపట్నం మరియు తూర్పుగోదావరి జిల్లాలలోని విద్యుచ్ఛక్తి వినియోగదారులకు

నోటీసు

మారోఇంట్ రిజర్వాయిరులో నీటిమట్టం క్షీణించుతూ తగ్గుతున్న దృష్ట్యా మరియు అత్యవసర సప్లయిలకు విఘాతంగా సరఫరా వుండవలసిన దృష్ట్యా తూర్పు గోదావరి, విశాఖపట్నం మరియు శ్రీకాకుళం జిల్లాలు కలియుచున్న విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్‌లోని గ్రామాలకు, పట్టణాలకు ఈ దిగువ కార్యక్రమం వుండాలని సంకల్పించబడింది.

దిగువ షెడ్యూలులో వున్నవాటికి తప్ప ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు సాయంత్రం మూడుగంటలనుంచి మరుదటిరోజు ఉదయం 6 గంటలవరకు విద్యుత్ సరఫరా వుంటుంది.

షెడ్యూల్

1. తూర్పుగోదావరి జిల్లా	కాకినాడ, రాజమండ్రి, పామర్రుకోట, తుని, పెద్దాపురం, రామచంద్రపురం, అమలాపురం, పిఠాపురం.
2. విశాఖపట్నం జిల్లా	విశాఖపట్నం, విజయనగరం, మరియు అనకాపల్లి.
3. శ్రీకాకుళం జిల్లా	శ్రీకాకుళం, పొన్నూరు, పార్వతీపురం, పెద్దపల్లి.

పై షెడ్యూల్‌లో ఉదహరించిన పట్టణాలలోని అత్యవసర పరిస్థితులు తప్ప విద్యుచ్ఛక్తి వినియోగదారులందరికి ఉదయం 6 గంటలనుంచి 11 గంటలవరకు సరఫరా వుంటుంది.

అత్యవసరంకాని పెద్ద పరిశ్రమలన్నిటికి రాత్రి 10 గంటలనుంచి ఉదయం 6 గంటలవరకు సరఫరా వుంటుంది. మరియు అత్యవసర సందర్భాలలో పూర్వం చేసినప్రకారం పరిమితంగా సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటలవరకు సరఫరా చేయబడుతుంది.

పైన ఉదహరించిన ప్రకారం విద్యుచ్ఛక్తి లభ్యమయ్యే సమయాన్ని గమనించి పరిశ్రమలు నడిచేటంతవరకు నిరాటంకంగా సరఫరా జరగడానికి పూర్తిగా సహకరించవలసిందిగా విద్యుచ్ఛక్తి వినియోగదారులను కోరడమైనది.

(సం) టి. ఎల్. స్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం.

ఇండోనేషియా సంఘర్షణ సందర్భంలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి వీరోచిత మరణం పొందిన సిపాయి అమోర్ పాంటా పాత తిరుపుర ఆయన సతీమణికి జనరల్ చౌధురి చేతి పతకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

అసియన్ దేశాలకు చైనానుంచి ప్రమాదం

జపాన్ మాజీ ప్రధాని హెచ్చరిక

టోక్యో, జూన్ 1 — చైనా అణ్వస్త్రాలను సమకూర్చుకోవడంవల్ల ఏర్పడిన కొత్త ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఆసియన్ ప్రజలు సమైక్యం కావాలని జపాన్ మాజీ ప్రధాని నోబుసుకేకిషి మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆసియన్ పార్లమెంటరీ యూనియన్ సన్నాహక సంఘం సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సెప్టెంబర్‌లో సియోల్‌లో జరిగినున్న ఆసియన్ పార్లమెంటరీ యూనియన్ ప్లీనరీ సమావేశపు ఏర్పాట్లకు చురుగ్గా సహకరించడానికి ఇప్పటివరకు సోలనుంచి 40 మంది ప్రతినిధులు వస్తున్నారు.

ఈ సమావేశానికి ఇండియా, ఇండోనేషియా, తైవాన్, దక్షిణకొరియా, లావోస్, దక్షిణ వియత్నాం, ఫిలిప్పీన్స్, మలేషియా, జపాన్‌లు హాజరైనవి.

ఈ సన్నాహక సమావేశంవారు సియోల్ సమావేశం అజెండాను రూపొందించి, ఆసియన్ ఆర్థికాభివృద్ధి సాంస్కృతిక వ్యవహారాలు మొదలైన అంశాలపై తాత్కాలిక నివేదికలను గురించి చర్చిస్తారు.

జపాన్ ప్రస్తుత ప్రధాని ఇసాకు సాటో సోదరుడు మాజీప్రధాని అయిన కిషి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

"ఇండోనేషియాలో పలేనో ఆసియా అంతటి గందరగోళ పరచడానికి చైనా యత్నిస్తున్నది. ఈప్రయత్నాలు విఫలం కావితప్పవు.

"చైనా తన దురాశను వదలుకోలేదు. కాని అణ్వస్త్రాలతో కొత్తదాడి చేయడానికి అవకాశంకోసం ఎదురుచూస్తున్నది.

"ఈ రాజకీయ సంక్షోభంనుంచి ఆసియాను కాపాడడానికి ఒక్కటేమార్గం ఆసియా దేశాలు ఏకత్రాటిపై నిలబడి తమ దేశాల పునర్నిర్మాణానికి కృషిచేయాలి. అభివృద్ధి మ్యూనిస్టుల పతకాలను పటాపంచలు చేయడం సాధ్యం."

రొడీషియా సమస్యపై బ్రిటన్ వైఖరి

ప్రేమ్‌భాటియా విలేకరి విమర్శ

దార్-ఎస్-సలామ్, జూన్ 1 — రొడీషియా సమస్యపట్ల బ్రిటన్ వైఖరిని కమిటి వరుసల ఏర్పాటైన సంఘం భారత ప్రతినిధి శ్రీ ప్రేమ్‌భాటియా మొన్న విశదంగా వివరించారు. ఇయాన్‌స్మిత్ ప్రభుత్వం "రుగ్మతమైనది" అని ఆయన పేర్కొన్నారు.

ఆఫ్రికన్ దేశాల సమస్యలను గురించి సాక్ష్యాన్ని సేకరిస్తున్న అసంఘసమావేశంలో పాల్గొంటూ బ్రిటన్ చెప్పే తియ్యటి మాటలు తమను సంతృప్తిపరచ జాలవని ఆయన అన్నారు.

ప్రస్తుతం బ్రిటన్ విధించిన ఆంక్షలవల్ల ఎట్టి ఫలితం పొందబోమని ఆయన అన్నారు.

చేనేత ఎగుమతుల అభివృద్ధి

చేనేత ఎగుమతుల అభివృద్ధి మండలివారు పారిస్‌లో త్వరలో ఎగ్జిబిషన్ కాలను ప్రారంభించడానికి సంకల్పించినట్లు తిరువేంద్రం వార్త.

"విద్యుచ్ఛక్తి రేట్ల సవరణ అవసరం"

—శ్రీ జె. వి. నరసింగరావు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జూన్ 1 —

భారత ప్రభుత్వానికి, ప్రపంచ బ్యాంకికి ఋణాలను తిరిగి చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను విలబెట్టుకొనవలెనంటే విద్యుచ్ఛక్తి టారిఫ్‌ను సవరించడం అవసరమని విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ జె. వి. నరసింగరావు నేడిక్కడ చెప్పారు.

టారిఫ్ సవరణలను గురించి చర్చించి తగు సూచనలు చేయవలసిందిగా విద్యుచ్ఛక్తి బోర్డు నియమించిన ప్రత్యేక కమిటీ మూడు మాసాలలో నివేదికను సమర్పించగలదని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి కోత విధింపు నుంచి లోగడ మినహాయించిన కొన్ని సంస్థలకు ఇప్పుడు 10 శాతం కోత విధించామని వినియోగదారులలో కొంత మందికి విధించిన 30 శాతం కోత మరికొన్ని రోజుల వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

సంప్రతింపుల సంఘం మొదటి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నరసింగరావు పై విషయాలు పేర్కొన్నారు. విద్యుచ్ఛక్తి బోర్డు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వాటి నివారణకు తీసుకున్న చర్యలను వివరించారు.

రోలర్ ఫ్లోర్ మిల్స్, ఆంధ్ర సిల్క్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ త్రవ్వకం కాంట్రాక్టర్లు, పాత్యగ్రంథాల ముద్రణాలయం మొదలైన కొన్ని పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కేటాయింపును ప్రభుత్వం కొంత సడలించినదని శ్రీ నరసింగరావు పేర్కొన్నారు.

వర్షాలు ప్రారంభమై, కొత్తగూడెంలో 60 మెగావాట్ల జెనరేటర్ పనిచేయడం ప్రారంభిస్తే రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతవల్ల ఉత్పన్నమైన సంక్షోభ పరిస్థితి చాలవరకు తొలగిపోగలదని ఆయన చెప్పారు.

శ్రీరిదిసాగర్ నుంచి హిందూపురంవరకు 66 కిలోవాట్ల లైను నిర్మించిన తర్వాత మైసూరు నుంచి ఎనిమిది లేదా పది మెగావాట్ల వరకు విద్యుచ్ఛక్తి లభించగలదని ఆయన పేర్కొన్నారు.

గుంటూరు ఉల్స్ హాస్టల్‌లో యువకుని శవం

గుంటూరు, జూన్ 1 — ఇక్కడి ఏసీ కాలేజి ఉల్స్ హాస్టల్‌లో 35 సంవత్సరాల యువకుని శవాన్ని నేటి ఉదయం కనుగొన్నారు.

మృతిచెందిన యువకుడు పట్టణంలోని బ్రాడిపేటకు చెందిన సదరు కుమారుడు జేజాక్‌బిన్ అని అనుకుంటున్నారు. యువకుని శవాన్ని శవపరీక్షకు పంపారు.

రసూల్‌పేట పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

"ప్రజలు త్యాగాలకు సిద్ధపడితే సమస్యల పరిష్కారం సాధ్యం"

శ్రీ పి. సి. సేన్ అభిభాషణ

కలకత్తా, జూన్ 1 — "సంక్షోభమైన సమయాలలో ప్రజలు త్యాగాలకు సిద్ధపడితే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుంది. ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు త్యాగాలకు సిద్ధపడవలసి వస్తుంది" అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ మొన్న ఇక్కడ చెప్పివున్నారు.

ఆలిండియా రేడియో కలకత్తా కేంద్రాన్నుంచి తన మాసాంతపు ప్రసారంలో ఆహారకొరతే పశ్చిమ బెంగాల్ ఎదుర్కొంటున్న ముఖ్యసమస్య అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొత్త ఆహార విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, సాధ్యమైనంత మేరకు ఆహార నిమయంలో స్వంత కాళ్ళపై నిలబడడానికి ప్రయత్నం జరుగుతున్నదని ఆయన అన్నారు. [illegible] ఆహార పదార్థాలు [illegible] అన్నారు.

విశాఖకు ప్రధాని శ్రీమతి ఇందిరరాక

జూన్ చివరివారంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 1 — ఈనెల 25వ తేదీనగాని తరువాతగాని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విశాఖపట్నం సందర్శించగలరని తెలియవస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా అమెతో రాగలరని తెలుస్తున్నది.

విశాఖలో జరిగే బహిరంగ సభలో పదవ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖలో నెలకొల్పవలసిన ఆవశ్యకతను గురించి ముఖ్యమంత్రి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి వివరించి ఉక్కు ఫ్యాక్టరీని విశాఖలో నెలకొల్పవలసి అమెకు విన్నవించగలరని తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విశాఖకు రాగలరన్న వార్తవిని విశాఖవాసులు కుతూహలాన్ని వ్యక్తపరచి పదవ ఉక్కు ఫ్యాక్టరీ విశాఖలోనే స్థాపించ జరగలదని తద్వారా నిరుద్యోగ సమస్య తీరిపోయి జిల్లా బాగా అభివృద్ధి చెందగలదని అంటున్నారు.

గాంధిజీ శతజయంతి

రాష్ట్ర స్థాయిలో సంఘాల ఏర్పాటుకు కృషి

న్యూఢిల్లీ, జూన్ 1 — గాంధీజీ శతజయంత్యుత్సవ భారతీయ సంఘం వారు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

1969 లో శతజయంత్యుత్సవాలను జరపడానికి 11 ఉపసంఘాలను ఏర్పాటుచేశారు.

రాష్ట్ర స్థాయిలో కూడా సంఘాలను ఏర్పాటు చేయడానికి కృషిచేస్తున్నారు. వీటిని కూడా త్వరలోనే ఏర్పాటు చేయగలరని భావిస్తున్నారు.

కాకినాడ రేవుద్వారా రు 600 లక్షల విలువ గల సరకు ఎగుమతి

1965-66 సంవత్సరంలో

(ఆంధ్రజ్యోతి విలేకరి)

కాకినాడ, జూన్ 1 — 1969-66 సంవత్సరంలో కాకినాడ రేవునుంచి రు 600లక్షల విలువచేసే 26, 7500 టన్నుల సరుకు ఎగుమతి అయింది.

రు 39, 52లక్షలవిలువచేసే 76440టన్నుల సరకు దిగుమతి అయింది. ఈసంవత్సరంలో కాకినాడరేవుకు 140 ఓడలు రానున్నాయి. కాని గోదావరి నదిమీద రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడం వలన ఆంధ్రలో వందే పొగాకు అంతా ముద్రాసు రేవుద్వారా ఎగుమతి అవుతున్నది. ఇది కాకినాడ రేవుకు చాలా అసౌకర్యంగా వుంది.

రాష్ట్రంలో అగ్నిబాధితులకు ఎక్కువగా సహాయం

ప్రధానికి విజ్ఞప్తి చేయగలనని డాక్టర్ కె. ఎల్. రావు హామీ

విజయవాడ, జూన్ 1 — ఆంధ్రనగరంలో అగ్ని ప్రమాదానికి గురిఅయిన ప్రాంతాన్ని [illegible] పరిశీలించి, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు మొన్న సందర్శించారు. అగ్నిబాధితులను పరామర్శించారు.

వక్ఫ్ కలెక్టర్ శ్రీ ఎం. ఎస్. రాజా జీ, మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. జబ్బార్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రాజు ప్రభృతులు కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వెంట వున్నారు.

ఆంధ్రనగర్ ప్రాంతంలో సత్వరమే నీళ్ళ కొళాయిలను ఏర్పాటుచేయాలని, అగ్నిబాధితులకు [illegible] పునరావాసానికి తగిన సదుపాయాలను ప్రభుత్వం చేయాలని డాక్టర్ కె. ఎల్. రావు సూచించారు.

[illegible] ఇళ్ళను నుంచి [illegible] ఇళ్ళకు [illegible] ప్రభుత్వ శ్రీమతి ఇందిరా గాంధి [illegible] తెలియజేస్తే, అగ్నిబాధితులకు సహాయం నిమిత్తం రాష్ట్రానికి ఇంకా ఎక్కువమొత్తం కేటాయించాలని విజ్ఞప్తి చేయగలనని డాక్టర్ రావు తెలియజేశారు.

అగ్నిప్రమాదాలను శాశ్వతంగా నిరోధించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి కేంద్ర మంత్రితో చర్చించగలనని ఆయన చెప్పారు.

అగ్నిప్రమాదాల గురించి చర్చకు పౌరుల సమావేశం : విజయవాడలో మూడవతేదీన

విజయవాడ, జూన్ 1 — ఇటీవల విజయవాడ గుంటూరు ప్రాంతాలలో జరుగుతున్న అగ్ని ప్రమాదాల విషయమై చర్చించి తగు సూచనలు చేసేందుకు నగర ఇక్కడి రామమోహన గ్రంథాలయం హాలులో మూడవ తేదీ సాయంత్రం ఆరు గంటలకు పౌరుల సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు శ్రీ గోరాతెలియజేస్తూ ప్రజలందరు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించ వలసినదిగా కోరారు.

విమానాలలోని అగ్నిబాధితులకు సహాయం

ఖమ్మం, జూన్ 1 — ఖమ్మం జిల్లా మీనవోలులో అగ్నిప్రమాదానికి గురి అయిన ప్రాంతాలను కలెక్టర్ ఇన్‌చార్జి శ్రీ ఎమ్. సాదుల్లాఖాన్, సబ్ కలెక్టర్ శ్రీ వి. కె. శ్రీనివాసన్, జిల్లా సప్లయిఆఫీసరు శ్రీ తాజుద్దీన్‌లు ఇటీవల సందర్శించారు. అగ్నిబాధితుల కుటుంబాలకు ఒక్కొక్క ఇంటికి రు. 50 ల నగదు సహాయాన్ని కలెక్టర్ మంజూరుచేశారు.

అగ్ని ప్రమాదంలో నష్టపడిన 163 కుటుంబాలకు మొత్తం సహాయం రు. 8150 లుగా అందనా వేశారు. స్థానిక ప్రజలు అగ్నిబాధిత కుటుంబాల సహాయం నిమిత్తం ఆహార ధాన్యాలను విరాళంగా ఇచ్చారు ఈఅగ్నిప్రమాదంలో మొత్తంనష్టం మూడు లక్షలరూపాయలుంటుందని అంచనావేశారు.

మానవతాదృష్టితో పేదసాదలకు సేవలు

గుడివాడ లయన్స్‌క్లబ్బులో శ్రీ సంజీవయ్య అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జూన్ 1.-"నాగరికత అంటే పెద్ద చదువులు చదవడం, పెద్ద పెద్ద భవనాలలో వుండడం, ఆడంబర జీవితంగడపడం కాదు. తోటి మానవుని మానవతాధర్మంతో చూచి తన శక్తికొలదిసేవ తనకు నష్టం లేనిమేరకు-అతనికి సహాయం చేయడమే నాగరికత. అదే సంస్కృతి" అని మొన్న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇక్కడి లయన్స్ క్లబ్బులో అభిభాషించారు.

ప్రపంచం అంతా ఒకే కుటుంబంగా ప్రతి మానవుడు భావించి, విశాల దృక్పథంతో పనిచేయవలెనని, ముఖ్యంగా మేధావులు ఇందుకు యత్నించవలెనని ఆయన వక్కాణించారు. గుడివాడ లయన్స్‌క్లబ్ సేవలను శ్రీ సంజీవయ్య కొనియాడారు.

సభకు క్లబ్బు ప్రెసిడెంట్ డాక్టర్ కిపురపాని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వి. లక్ష్మణస్వామి అంత్యాక్షరి వందనలతో సభ ముగిసినది.

భరత నాట్యం శిక్షణ సంస్థ

శ్రీమతి ఉమాదేవిచే ఏర్పాటు

బొంబాయి, జూన్ 1 — భరతనాట్యంలో శిక్షణ నివ్వడానికి "ఉపాసన" అనే సంస్థను శ్రీమతి ఉమాదేవి ఇక్కడ ఏర్పాటుచేశారు.

భరతనాట్యంలో శిక్షణ నివ్వడానికి సంస్థను ఏర్పాటు చేసినట్లు పత్రికా విలేకరుల గోష్ఠిలో ఆమె చెప్పారు.

తరగతులను శ్రీమతి ఉమాదేవి నిర్వహిస్తారు.

గడియారం రు. 6/- లు మాత్రమే

మా హనీమూన్ విస్టమ్ స్కీమ్ క్రింద, 15 జ్యూవెల్స్. అయిదు సంవత్సరాల గ్యారంటీగల రిస్ట్ వాచ్‌ను మీరు రు. 6/- లకే పొందవచ్చు. పోస్టేజి రు. 1-25 పై. అదనం. మా హనీమూన్ పెంట ప్రచారానికి ఈ స్కీము ప్రారంభించబడినది. పరిమిత సంఖ్యలో వారు చేయబడుతుంది.

London Trading Agency,
P.B.No. 88 (A.J.V.) Jullundur City

తంతి, తపాలా శాఖ

సప్లయిస్ మరియు డిస్పోజల్స్ డైరెక్టర్ జనరల్‌చే ఆమోదించబడిన పరంజనుంచి మరియూ ఇతర ప్రముఖ పరంజనుంచి, 105" పీల్ దేన్ డ్రాడి బాసిస్‌పై ఒక మెయిల్ పోస్ట్ ఆఫీస్ వాన్ లాడీ ఏర్పాటుకు. హైదరాబాద్, ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్‌చే 1966 జూన్ 21 వ తేదీ మధ్యాహ్నం 12 గం. అపరేషన్ సర్కిల్ కార్యాలయంలోనున్నవి.

కాంట్రాక్టు మరియు స్పెసిమెన్ ప్రతులు గ్రేడ్ ఇవ్వబడును. నిబంధనలు మరియు షరతులను ఏ పోస్టాఫీసులోనైనా రు. 5/-లు చెల్లించి ఆ రసీదు దరఖాస్తులో వచ్చి, హైదరాబాద్, ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్‌నుంచి పొందవచ్చును.

DA-6 (106)/66.

వర్గీకృత ప్రకటనలు

కృతజ్ఞత

మా తండ్రిగారు శ్రీ రామభక్తి అప్పల స్వామి గారు 13-5-66 న వ్యక్తిగావెళ్లగా మరియు 1-6-66 న పెద్దకర్మకు వచ్చి సానుభూతి చూపిన బంధుమిత్రులకు నా హృదయపూర్వక అభినందనములు తెలుపుచున్నాను.

మారిస్ పేట, ఇట్లు
తెనాలి కూనపల్లి సుబ్బరాజు

పెండరు నోటీసు

మచుమూడు గ్రామ పంచాయితీ

మచుమూడు గ్రామ పంచాయితీకి అవసరమైన స్వచ్ఛనీరు సామానులు, ఇనుప బీరువాలు, కుర్చీలు సప్లయి చేయుటకు 11-6-66 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు సీలువేసిన పెండర్లు తీసికొనబడి అదేరోజు గం. 4.30 లకు తెరవబడును. పెండరు పెట్టదలచుకున్నవారు పెండరు వివరములు ఆఫీసువని చేయు వేళలందు తెలుసుకొనగలరు.

(సం) జి. అమ్మేశ్వరరావు,
బి. ఎ., యల్. యస్. జి. డి.
కార్యనిర్వహణాధికారి.

ప్రకటన

వి. వి. యస్. కాలేజి, నిడుబ్రోలు.

పునఃప్రారంభం తేదీ 16-6-'66.

వి.యు.సి., బి.ఏ. మరియు బి.యస్‌సి.లు దాదాపు అన్ని సబ్జెక్టులలో అఫిలియేట్ చేయబడినవి. హాస్టలు, ఎన్. సి. సి. ఏర్పాట్లు కలవు. మంచి క్రమశిక్షణ, ఆరోగ్యమైన వాతావరణం, తక్కువ జీవనవ్యయంగల గ్రామీణ సంస్థ. మంచి పరిశీలనము. ప్రాస్పెక్టస్‌లో దరఖాస్తు పారములు రు. 2 చెల్లించి కాలేజి ఆఫీసునుండి పొందవచ్చును. అర్హులను కాలేజి తెరచిన రోజునుంచి చేయబడును.

సెక్రటరీ అండ్ కరస్పాండెంటు.

ప్రకటన

జ్యోతి వృత్తి విద్యాకేంద్రం
తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచేగుర్తింపబడినది)

యీ సంస్థ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌వారిచే రికగ్నేషన్ పొందబడి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడుచున్నది.

1. Handloom weaving & Agriculture 2 years.
2. Tailoring Embroidery & Lace 3 years.
3. Cabanati Making & Carpentey 3 years.

విద్యార్థులకు :— సరకు కోర్సులలో ప్రవేశము కోరువారు కనీసం 5వ తరగతి వుత్తీర్ణులై ఉండవలెను. Handloom Weaving & Agricultur నకు 8వ తరగతిగాని అంతకన్న ఎక్కువగాని చదివి వుండవచ్చును. వయఃపరిమితి :- బాలికలు 12 సం॥ to 17 సం॥ బాలురు 13 సం॥ to 18 సం॥. ఇందు శిక్షణ పొందుటకోసం బాలికలు స్కూలువారు అనుబంధ హాస్టళ్లలోగలదు. కుటుంబ విచక్షణ లేకుండా ప్రవేశమిచ్చి ఉచిత భోజన ఏర్పాటు చేయబడును. దరఖాస్తు పారములకొరకు పై అడ్రసుకు వ్రాస్తూ, తేది 10-6-66 లోపుగా 9"×4" కవరు పంపించిన అప్లికేషన్ పారములు పంపబడును.

D. Venkateswara Rao,
Head Master.

పెత్తందారు

"సివిదూ పిచ్చి"



గోవా భవితవ్యంపై త్వరలోనే నిర్ణయం

—ప్రధాని ఇందిర హామీ

పనాజీ, మే 31

ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలలో పర్యటిస్తున్న కాంగ్రెసు అధ్యక్షురు శ్రీ కామరాజ్ ఢిల్లీకి తిరిగివచ్చిన కొద్ది రోజులలోనే గోవా భవితవ్యంపై నిర్ణయం గైకొనడం జరగుతుందని ప్రధాని ఇందిరాగాంధి గోవా ముఖ్యమంత్రి బాందోద్కర్‌కు తెలియ జేసినట్టు మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ ప్రతినిధి ఒకరి ద్వారా తెలుస్తున్నది.

శ్రీ బాందోద్కర్‌కు నేటి మధ్యాహ్నం పంపిన టెలిగ్రాంలో ప్రధాని ఈ వివరాన్ని తెలియజేసినట్టు ఈయన వెల్లడించారు.

లోగడ వాగ్దానం చేసినట్టు, ఈ నెల ఐదురోగా గోవా భవితవ్యంపై నిర్ణయాన్ని గైకొనడం జరగని పక్షంలో గోవా తీవ్రపరిణామాలు సంభవించే అవకాశమున్నదంటూ శ్రీ బాందోద్కర్ కొద్దిరోజులక్రిందట పంపిన లేఖకు జవాబుగా ప్రధాని నేడు పంపిన టెలిగ్రామ్‌లో హామీ విచ్చినట్టు రాష్ట్ర ప్రతినిధి పేర్కొన్నారు.

"అణ్వాస్త్రాల పట్ల ఇండియాకు మోజు లేదు"

జపాన్ ప్రతినిధివర్గంతో ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, మే 31—అణ్వాస్త్రాలను ఇండియా కోరడంలేదని, శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తిని ఉపయోగించాలని కాంక్షిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ జపాన్ ప్రతినిధి వర్గంతో చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇండియాలో వర్యటిస్తున్న జపాన్ ప్రతినిధి వర్గానికి డాక్టర్ మసతోషి మత్యూషితా నాయకత్వం వహిస్తున్నారు. వీరు ప్రధానిని కలుసుకున్నారు. అణ్వస్త్రాల వినియోగానికి వ్యతిరేకంగా జులై 27 వ తేదీన టోకియోలో జరిగే ఆసియా అంతర్జాతీయ శాంతి సమావేశానికి ఏడుగురు సభ్యులతో భారతీయ ప్రతినిధి వర్గాన్ని పంపవలసిందిగా అహ్వానించారు.

బాంబులను కలిగివుండడంవల్ల మనం శక్తివంతులమవుతామని తాను విశ్వసించడంలేదని ప్రధాని అన్నారు. రక్షణ కార్యకలాపాలలో మనకు ప్రయోజనకరంగా వుంటాయని తాను భావించడంలేదని ప్రతినిధి వర్గంతో ఆమె చెప్పారు. అయితే ప్రతిష్ఠకు మాత్రం పనికివస్తాయన్నారు.

మన దగ్గర అణ్వస్త్రాలు వుంటే మన పొరుగువారి దగ్గరకూడా ఉంటాయి. అందువల్ల ప్రమాదం పెరుగుతుందని ఆమె అన్నారు.

యాస్బెస్టాస్ సిమెంటు రేకులపై కంట్రోలు తొలగింపు

కేంద్రమంత్రి సంజీవయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 31 — యాస్బెస్టాస్ సిమెంట్ రేకులమీద ఇప్పటివరకు విధించివున్న కంట్రోలును ప్రభుత్వం వెంటనే తొలగించడానికి నిర్ణయించినట్టు కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ వెల్లడించారు.

ప్రస్తుతంవున్న ఏర్పాట్లప్రకారం ఉత్పత్తి అయిన రేకులలో మూడువంతులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లయిస్‌కు ఇవ్వవలసి ఉంటుందని, మిగతా ఒక వంతుమీద కంట్రోలు వుందని అన్నారు. ఇప్పుడు ఈ మూడవ వంతుమీద కూడా ప్రభుత్వం కంట్రోలు తొలగించాలని నిర్ణయించినట్టు శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

నాన్ ఫెరస్ మెటల్‌మీద కూడా కంట్రోలు తగ్గించడం జరుగుతుందని ఆయన అన్నారు. అణు పరిశ్రమలకు కావలసిన నాన్‌ఫెరస్ మెటల్‌ను ప్రభుత్వం కొంతవరకు విడుదల చేయగలదని శ్రీ సంజీవయ్య అన్నారు. అయితే రక్షణోత్పత్తులకు కావలసినవరకును మాత్రం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

పరిశ్రమలకు కావలసిన కొరత వస్తువులు కంట్రోలు ఉత్తర్వులను సవరించడం జరుగుతుందని ఆయన అన్నారు.

దాల్మియాపురంనుంచి రెండు లక్షల టన్నుల బియ్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 31— దాల్మియాపురం నుంచి సుమారు రెండులక్షల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం సేకరిస్తుందని అధికారప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

మొదటి పంటనుంచి 4.9 లక్షల టన్నులు సేకరించినట్టు అధికార వార్తల ద్వారా తెలుస్తున్నది. వీటిలో ఇంతవరకు 1.47 లక్షల టన్నుల బియ్యం, 26 వేల టన్నులధాన్యం, ఎగుమతి చేయబడింది. దేశంలో 1.2 లక్షల టన్నులు వినియోగించబడింది.

తెలంగాణాలో సేకరించవలసిన లక్ష్యాలు సాధించి వస్తేనవి, అయితే ప్రామాణికంగాలేని రకాలను పుడ్ కార్పొరేషన్ నిరాకరించవలసివచ్చినపుడు చిన్న చిక్కులను ఎదుర్కొన వలసివచ్చిందని ఆయన తెలియజేశారు.

ప్రశ్నపత్రాలను చింపివేసిన విద్యార్థులు

కలకత్తా, మే 31— కలకత్తాలోని 11 విద్యాకేంద్రాలలో బి. కాం. పరీక్షకుహాజరవుతున్న విద్యార్థులుప్రశ్నాపత్రాలు కఠినంగా వున్నదన్న కారణంగా ప్రశ్నపత్రాలను, జవాబులు వ్రాయడానికి ఇచ్చిన కాగితాలనుచించివేశారు.

పరీక్ష హాలునుంచి బైటకు వెళ్ళేముందు కుర్చీలు, బల్లలు వంటి సామాగ్రినికూడా ధ్వంసం చేశారు.

మధ్యాహ్నం పరీక్షలో మాత్రం వీరు ప్రశాంతంగా పాల్గొన్నారు.

రాయలసీమ, తెలంగాణాలలో దుర్భిక్షం

పరిస్థితి అదుపులో వున్నదని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మే 31— అనావృష్టి పరిణామంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు దుర్భిక్షానికి గురయిన మాట వాస్తవమేనని, ఈ పరిస్థితిని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలన్నింటినీ తీసుకున్నదని పార్లమెంటు సభ్యులకు అందజేసిన ప్రకటనలో కేంద్ర జహార శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

ఆచార్యరంగా, శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానాలకు కాలవ్యవధి కావలసిఉన్నందున లోకసభ చర్చించలేక పోయినది. అందుకై స్పీకర్ చేసిన సూచనలనుసరించి ఈ ప్రకటన జారీచేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న చర్యలను వివరించారు. దుర్భిక్షానికి గురయిన రాయలసీమ, తెలంగాణాలతోసహా ఆంధ్ర ప్రాంతంలోని పరిస్థితి అదుపులో ఉందన్నారు.

ప్రభుత్వం వారి సమాధానం సంతృప్తికరంగా లేదని ఆచార్యరంగా అన్నారు.

ప్రభుత్వం తీసుకొన్న చర్యలు కూడా చాలినంతగా లేవన్నారు.

ఉస్మానియా వైస్-ఛాన్సలర్ నియామకం విషయంలో హైకోర్టుచే 'స్టే' ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 31—

సవరణ చేసిన విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఛాన్సలర్ కొత్త వైస్ ఛాన్సలర్‌ను నియమించకుండా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ షరఫుద్దీన్ అహమ్మద్ నేడు తాత్కాలికంగా "స్టే" ఉత్తర్వు జారీచేశారు.

రెండువారాల వ్యవధితో ఛాన్సలర్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీచేశారు.

1966 వ సంవత్సరం సవరణ చట్టానికి రాష్ట్రాంగరీత్యా గల ప్రతిపత్తిని సవాలు చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టరు డి.ఎస్. రెడ్డి దాఖలుచేసిన రిట్ పిటిషన్‌పై "స్టే" ఉత్తర్వు జారీ చేయడం జరిగింది.

సవరణ చేసిన యూనివర్సిటీ చట్టంలోని అయిదవ సెక్షను సవరించి చట్టానికి గవర్నర్ అమోద ముద్ర లభించిన 90 రోజులలోగా ఛాన్సలర్ కొత్త వైస్ ఛాన్సలర్‌ను నియమించవచ్చు.

1964 ఏప్రిల్ 30వ తేదీన ఛాన్సలర్ తనకు అయిదు సంవత్సరాలకాలం పదవిలో ఉండేవిధంగా నియమించినారని డాక్టర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. 1959వ సంవత్సరపు ఉస్మానియా యూనివర్సిటీ చట్టంలోని 13వ సెక్షను సవరించి వైస్ ఛాన్సలర్ పదవీ కాలం అయిదు సంవత్సరాలు ఉంటుంది.

సవరణ చేసిన చట్టాన్నుసరించి ఈ కాల పరిమితి అయిదు సంవత్సరాలకు మారుగా మూడు సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగింది. మొదటి ఉత్తర్వు ప్రకారం ఉన్న అయిదు సంవత్సరాల కాలపరిమితిని సవరణ చేసిన చట్టాన్నుసరించి ఏ విధంగాను మార్పు చేయరాదని పిటిషనర్ పేర్కొన్నారు.

సవరణ చేసిన సెక్షను సవరించి 90 రోజులలోగా కొత్త వైస్ ఛాన్సలర్‌ను నియమించే అవకాశం ఛాన్సలర్‌కు ఉంది. కొత్తగా నియమితులయిన వైస్ ఛాన్సలర్ పదవీ స్వీకారం చేయగానే చట్టాన్ని సవరణ చేయడానికి ముందు వైస్ ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న పిటిషనర్ తన అధికారాన్ని కోల్పోతారు.

సవరణ చట్టంలో ఈ కొత్త ఏర్పాటు తనను ఉద్దేశించి చేసినదేనని, తనను ఎట్టి కారణం చూపకుండా పదవినుంచి తొలగించడానికి చేసిన పని అని ఆయన పేర్కొన్నారు.

1964 ఏప్రిల్ 30 వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులననుసరించి పదవీస్వీకారం చేయడం వల్ల తనకు అయిదు సంవత్సరాలకాలం పదవిలో ఉండేహక్కు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. దీనిని యూనివర్సిటీవారు అమలుజరపవలసి ఉందన్నారు. అయిదు సంవత్సరాల కాలపరిమితిలోను ఆ హక్కును ఛాన్సలర్ ఏ విధంగాను భంగపరచరాదని కూడా పేర్కొన్నారు.

కంట్రాక్టు ద్వారాగాని, నియామకం వల్లగాని లభించిన హక్కులను భగ్నపరచడానికి వీలులేదని అన్నారు.

1959 సంవత్సరపు చట్టంలో వైస్ ఛాన్సలర్‌ను తొలగించడానికి ఎట్టిఅవకాశాలు లేవు. 1965 సంవత్సరపు చట్టాన్నుసరించి కొమ్మిరెడ్డ సెక్షను ప్రకారం వైస్ ఛాన్సలర్ తన పదవికి రాజీనామా చేయవచ్చు.

వైస్‌ఛాన్సలర్ అక్రమంగా వ్యవహరించిన పక్షంలో తగిన విచారణ జరిపిన అనంతరం తొలగించే అవకాశం ఏర్పాటు చేయడం జరిగింది.

కొత్త సవరణ ప్రకారం సంజాయిషీ చెప్పుకొనే అవకాశంగాని, విచారణ జరిపించడానికి ఏర్పాటుగాని చేయవలసిన అవసరం లేదు. ఇకనుంచి నియమితులయే ప్రతి వైస్ ఛాన్సలర్‌ను ఎట్టి కారణం లేకుండా తొలగించడానికి చట్టంలో ఏర్పాటు ఏమీ లేదని పేర్కొన్నారు.

సక్రమంగా వ్యవహరించలేకని, అసమర్థుడనని అన్న అంశాన్ని తనను తొలగించడానికి వీలులేదని పిటిషనర్ వాదించారు.

1963వ సంవత్సరం సవరణ చట్టంలోని అయిదవ సెక్షను రాజ్యాంగంలోని 14వ నిబంధనకు విరుద్ధమైనదిగా పేర్కొన్నారు.

అయిదు సంవత్సరాల కాలం పదవిలో ఉండడానికి తనకు సంక్రమించిన హక్కు రాజ్యాంగంలోని 19 వ నిబంధనకు అనుగుణంగా ఉన్నదని, ఈ హక్కును భగ్నపరచే ఏ చట్టమైనా రాజ్యాంగబద్ధం కానేరదని వారు పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 226వ నిబంధన ననుసరించి రిట్ జారీ చేయవలసిందిగా కోరారు.

పిటిషనర్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు హాజరయినారు.

రాయలసీమ పరిహద్దును ఉల్లంఘించిన పాకిస్తానీల వధ

జైపూర్, మే 31— గత శనివారం నాడు రాజస్థాన్‌లోని గంగానగర్ ప్రాంతంలో భారతభూభాగంలోకి అక్రమంగా ప్రవేశించిన ఇద్దరు పాకిస్తానీలు సరిహద్దు పోలీసులకు మధ్య జరిగిన కాల్పుల ఫలితంగా పాకిస్తానీలిద్దరు మరణించారు. ఈ పాకిస్తానీలు మన భూభాగంలో ప్రవేశించగనే గస్తీపోలీసులు సవాలు చేయగా వారు కాల్పులు ప్రారంభించారు. మన పోలీసులు ఆత్మరక్షణార్థం ఎదురు కాల్పులు జరిపారు.

ఆలీనరాజ్యాల శిఖరాగ్ర సభ

ఏర్పాటు విషయంలో చర్చలు కొనసాగుతున్నట్టు వెల్లడి

కయిరో, మే 31— నాసర్, టిటో, ఇందిరా గాంధిల మధ్య జరగుతున్న ఆలీనరాజ్యాల శిఖరాగ్రసమావేశానికి సంబంధించిన ఏర్పాట్ల విషయంలో దౌత్యస్థాయిలో చర్చలు కొనసాగుతున్నట్టు భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడిక్కడ వెల్లడించారు.

భారత విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ ఈ వారాంతంలో ఇక్కడకు రాగలరని, ఈ శిఖరాగ్ర సమావేశం స్థలం, తేదీలకు సంబంధించిన ఏర్పాట్లను ఖరారు చేయగలరని ఆయన అన్నారు.

ఆఫ్రికా, ఆసియా రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరగాలనే తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. అయితే ఈ సమావేశ స్థలం, తేదీ వంటి వాటి విషయంలో వివరాలకు ఆయన అంగీకరించలేదు.

పంజాబ్ సరిహద్దు సంఘం

హోంశాఖ స్టేట్ మంత్రికి నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, మే 31—పంజాబ్ పునర్విభజనకు ఏర్పాటుచేసిన ముగ్గురు సభ్యులు కల సరిహద్దు సంఘం తన కార్యక్రమాన్ని పూర్తి చేసింది.

కేంద్ర హోం వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ జైనుల్ లాల్ హాతీకి సంఘం వారు నేడు తమ నివేదికను సమర్పించారు.

విజయవాడ అగ్నిబాధితులు

రాష్ట్ర ప్రభుత్వ సహాయం వివరాలు

విజయవాడ, మే 31— విజయవాడ అగ్నిబాధితులకు ప్రభుత్వం ఇంతవరకు 91,660 రూపాయలు అందజేసిందని రాష్ట్ర మద్య నిషేధశాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ఇక్కడ ప్రభుత్వం అతిథిగృహంలో జరిగిన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో చెప్పినట్టుగా.

మే నెల 8 తేదీ నుంచి 29వ తేదీ వరకు విజయవాడలో 3835 ఇళ్లు తగులబడ్డాయని, ఇంటి యజమానులుగాక, 2640 అద్దెకు వుంటున్నవారు కూడా అగ్నిప్రమాదంలో నష్టపడ్డారని ఆయన అన్నారు.

అద్దె ఇళ్లలో కాపురంవుండి నష్టపడినవారికి కూడా కొంతవరకు ప్రభుత్వం డబ్బు అందచేస్తుందని శ్రీ అప్పారావు అన్నారు.

న్యూయార్కు కాటన్

న్యూయార్కు, మే 31—

ఓపెనింగ్	22.15
క్లోజింగ్	22.25



శ్రీ నెహ్రూ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలుంచుతున్న ఉపరాష్ట్రపతి జాకీర్ హుస్సేన్

లఘు పరిశ్రమల పెట్టుబడికి కొత్త సంస్థ

కేంద్రం నెలకొల్పనున్నట్టు మంత్రి సంజీవయ్య వెల్లడి: నిర్వచనంలో కూడా మార్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 31—

దేశంలో లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం జాతీయ లఘు పరిశ్రమల పెట్టుబడి సంస్థనొకదానిని నెలకొల్పాలని నిర్ణయించిందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి సంజీవయ్య నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఈ సంస్థలో విదేశీయులు కూడ పెట్టుబడి పెట్టే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు.

లఘు పరిశ్రమలకు ఉండే పాత నిర్వచనాన్ని కూడ ప్రభుత్వం మార్చాలని నిశ్చయించినట్టు ఆయన చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిర్వచనం ప్రకారం భవనాలు, స్థలం పోను మిగతా పెట్టుబడి అయిదు లక్షల మేరకు ఉంటే అది లఘు పరిశ్రమ క్రిందికి వస్తుందని ఆయన అన్నారు.

కొత్త నిర్వచనం ప్రకారం ఈరెంటి విలువను కలుపుకొని అయిదు లక్షలుండాలని ఆయన అన్నారు.

ఈ కొత్త నిర్వచనం ప్రకారం స్థలం, భవనాలు కాక యంత్రసామగ్రి అయిదు లక్షలు లేకపోయినప్పటికి ప్రభుత్వం వాటిని లఘుపరిశ్రమలుగా పరిగణిస్తుందని శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

కృష్ణా, గోదావరి జలాల వివాదం

జూన్ మూడవతేదీనుంచి బెంగుళూరులో చర్చలు

బెంగుళూరు, మే 31— కృష్ణాగోదావరి జలాల సమస్యపై మైసూరు ప్రతినిధులతో చర్చలుకాను కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, ఈ శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు జూన్ మూడవ తేదీన ఇక్కడకు వస్తారు.

పారిస్‌కు శ్రీ స్వర్ణసింగ్ ఆగమనం

పారిస్, మే 31—భారతవిదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ బొంబాయి నుంచి నేడిక్కడకు వచ్చారు.

వియత్నాం పరిస్థితి, ఆగ్నేయ ఆసియా సమస్యలు చర్చిస్తామని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

చర్చలు లేవు, ఎల్లుండి ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరుపుతారు.

శ్రీ సి. నరసింహం

త్వరలో విద్యుచ్ఛక్తి బోర్డు ఛైర్మన్‌గా పదవీ స్వీకారం

మద్రాసు, మే 31— ఆహార ధాన్యాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. నరసింహం నేడు పదవినుంచి విరమించారు.

శ్రీ నరసింహం త్వరలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు ఛైర్మన్‌గా పదవి స్వీకరించగలరని తెలుస్తున్నది.

మలేసియాతో ఫిలిప్పీన్స్ దౌత్యసంబంధాలు

మనిలా, మే 31 — మలేసియాతో ఫిలిప్పీన్స్ శుక్రవారంనుంచి దౌత్య సంబంధాలను నెలకొల్పు కొనగలదనివిదేశాంగకార్యాలయం నేడు ప్రకటించింది.

కాంగ్రెసు ఎన్నికల కమిటీ ఎన్నికలు

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 1—కేంద్రమంత్రులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యల మధ్య సామరస్యసాధకకు జరుగుతున్న కృషి నిగురించి నిన్న శ్రీసుబ్బారెడ్డి, శ్రీసంజీవయ్య గార్లతో పత్రికాగోష్ఠి వివరాలు:

కేంద్ర ఎన్నికల కమిటికి ఇటీవల జరిగిన ఎన్నికలపై శ్రీ సంజీవయ్య వ్యాఖ్యానిస్తూ "నేను ఓడిపోయాను, ఓటమిని అంగీకరిస్తున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్యాలట్ పెట్టెను నేను గౌరవించగలను."

కేంద్ర ఎన్నికల కమిటీ ఎన్నికలలో ఓటింగ్ "రహస్యం"గా లేదన్న విషయం వాస్తవమేనా అని ప్రశ్నించగా "నీటన్నిటికి తగు సమయంలో నేను జవాబు చెప్పగలను. అట్టి సమయం కొంచెం ముందుగానో, వెనుకగానో రాకతప్పదని నేను ఇప్పుడు హామీ విస్తున్నాను."

అధిష్ఠానవర్గంపై ప్రశ్నించగా ప్రశ్న పూర్తికాకుండానే శ్రీ సంజీవయ్య ఈక్రింది సమాధానం చెప్పారు:

"అధిష్ఠాన వర్గం ఎక్కడ వుంది. కాంగ్రెసు నియమావళిలో ఆ మాట ఎక్కడా కనబడదు."

గతంలో కాంగ్రెసు వాదులు ఆ మాటను తరచు వాడేవారు కాదా అని విలేకరి చెప్పగా "అది పూర్తిగాగతానికి సంబంధించిన విషయం" అని శ్రీ సంజీవయ్య బదులు చెప్పారు.

కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవరెడ్డి ఇరువురూ లేక్‌వ్యూ గెస్టుహౌస్‌లోనే బసచేసి వున్నందువల్ల నిన్న, ఈ రోజున రాజకీయ వాతావరణంలో తీవ్ర సంచలనం కనవస్తున్నది. లేక్‌వ్యూ గెస్టుహౌస్‌లో శ్రీ సంజీవరెడ్డి పై అంతస్తులోను, శ్రీ సంజీవయ్య క్రింది అంతస్తులోను బస చేశారు.

మంత్రులిరువురిని పలువురు కలుసుకొంటున్నారు. ఈ రెండురోజులూగా ఇరిగేషన్ మంత్రి ఏ.పి. సుబ్బారెడ్డి తీరికలేకుండా వున్నారు.

బ్యాంకాక్ చర్చల పట్ల శ్రీ స్వర్ణసింగ్ సంతృప్తి

కయిరో, మే 31—ఇండోనీషియా, మలేసియాల మధ్య గత మూడేళ్ళుగా సాగుతున్న వైరాలకు స్వస్తిచెప్పేనిమిత్తం బ్యాంకాక్‌లో సాగుతున్న చర్చల ధోరణిపట్ల భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు.

పారిస్ వెళుతూ శ్రీ స్వర్ణసింగ్ ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

ఉభయ దేశాలమధ్య వైరం సమసిపోయి సుహృద్భావ వాతావరణం నెలకొనాలనే ఇండియా ప్రగాఢంగా కాంక్షిస్తున్నదని ఆయన అన్నారు.

ఎరువుల పరిశ్రమకు కావలసిన పరికరాలు

14 కోట్ల ఖర్చుతో విశాఖపట్నంలో ఫ్యాక్టరీ నెలకొల్పనున్నట్టు శ్రీ సంజీవయ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 31—

విశాఖపట్టణంలో 14 కోట్ల ఖర్చుతో ఎరువుల పరిశ్రమకు వినియోగపడగల పరికరాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఈ ఫ్యాక్టరీవల్ల 20 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. సాలీన 10 కోట్ల రూపాయల విలువగల సరకులు ఉత్పత్తి అవుతాయి.

చెకోస్లొవాకియా సహాయంతో నిర్మించబడనున్న ఈ ఫ్యాక్టరీకి కాగల వ్యయంలో సగభాగం విదేశీ ద్రవ్య రూపంలో అవసరం కాగలదు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని లభ్యం చేయడానికి చెక్ ప్రభుత్వం అంగీకరించినా, ఈ ఫ్యాక్టరీకి డిజైన్లను తయారుచేయడం, నిర్మాణం దాధ్యతలను భారతీయ ఇంజనీర్లే నిర్వహిస్తారు.

సాలుకు 21 వేల టన్నులు జరవుగల దళసరి ఉక్కు రేకులను, "హెవీ వెసల్స్" మొదలైన వాటిని ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయగలదని ఆయన అన్నారు.

రుమేనియా సహాయంతోనో, మరొక దేశం సహాయంతోనో ఇటువంటి ఫ్యాక్టరీనే మరొకదానిని కొచ్చిన్ లేక మద్రాసులో నిర్మించాలన్న యోచనవున్నదని, కాని ఈ ప్రతిపాదన ఇంకా తుదిరూపానికి రాలేదని శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి, ఉత్పత్తి ప్రారంభమైతే ఎరువుల పరిశ్రమ వంటివాటికి అవసరమైన భారీ పరికరాల అవసరాలను దాదాపు వరకు స్వదేశంలోని ఉత్పత్తులతోనే తీర్చడం సాధ్యం కాగలదని ఆయన అన్నారు. భారీ రసాయనాల పరిశ్రమకు, ఉక్కు ఇతర లఘు పరిశ్రమలకు అవసరం కాగల భారీ పరికరాలకూడా ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయగలదని ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరీని ద్వితీయ ప్రణాళికలోనే చేర్చడం జరిగినా, అప్పటి నుంచి వాయిదాపడుతూ వచ్చింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి కొచ్చిన్ మద్రాసు, విశాఖపట్టణం ప్రాంతాలను పరిశీలించిన తర్వాత విశాఖపట్టణాన్ని ఎన్నుకొనడం జరిగింది.

ఎరువుల ఉత్పత్తి కార్యక్రమాలకు ప్రస్తుతం విశేష ప్రాధాన్యత నివ్వడం జరుగుతున్నందున ఈ ఫ్యాక్టరీని అత్యవసర ప్రాతిపదికపై నిర్మించాలన్న నిర్ణయం జరిగింది. నిర్మాణంప్రారంభమైన రెండేళ్ళలో ఈ ఫ్యాక్టరీ పూర్తికాగలదని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

చతుర్థ ప్రణాళికలో మొత్తం పెట్టుబడికి సంబంధించి ప్రభుత్వం సుమారు రెండు నెలలలోపల నిర్ణయాలు చేయగలదని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా పేర్కొన్నారు.

ఊరంతూరులో కావ్యావిష్కరణ సభ

కాళహస్తి, జూన్ 1— ఇటీవల ఇక్కడకు సమీపానగల ఊరంతూరులో శ్రీ పి. వెంకటరామయ్య అనువదించగా, శ్రీ బొజ్జలగంగన సుబ్బరామరెడ్డి ప్రచురించిన శ్రీ వేంకటేశ్వర "సుప్రభాత" కావ్యాన్ని శ్రీ పి. బాలకృష్ణమూర్తి అధ్వర్యాన జరిగిన సభలో ఆవిష్కరించారు. శ్రీ బొజ్జల సుబ్బారెడ్డి పరిచయం చేశారు సభ స్వామి భానురానంద, శ్రీ నిడుజ్రోలు సుబ్బారావు వేదపఠనంతో ప్రారంభమైనది.

శ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ తమ సుప్రభాత కావ్యం కంటే తమ్ముని సుప్రభాతం ఉత్కృష్టంగా వున్నదన్నారు. సభలో శ్రీ వెంకటరామయ్యకు "కవితావతంస" బిరుదు ప్రదానం కావించారు. శ్రీ వెంకటరామయ్య కవితావైశిష్ట్యం గురించి శ్రీయుతులు మహమ్మదాలి, కడపూరి సుబ్రహ్మణ్యం, అబుదాల సుబ్బరాయలు ప్రసంగావ్యాలు పఠించారు. స్వామి భానురానంద, జనాబ్ నియాజీ, శ్రీయుతులు కొట్రా వెంకటపరమేశ్వరశాస్త్రులు, కె. కృష్ణమాచార్యులు, వి. ఆర్. అచార్య, ఎ. వి. సుబ్రహ్మణ్యం, బొజ్జల గంగనుబ్బరామరెడ్డి, జనాబ్ షేక్ మీర్జాన్ సాహెబ్ ప్రసంగించారు.

సామర్లకోటలో ఆంధ్రోపాధ్యాయులకు సన్మానం

సామర్లకోట, జూన్ 1— ఆంధ్రోపాధ్యాయ జాతీయ సమితి పక్షాన శ్రీ ఆకెళ్ళ వరసింహారావుకు ఇటీవల స్థానిక విశ్రాంతిమందిరంలో అర్థరాత్రి సన్మానం జరిగినది. సభకు శ్రీ దొడ్డిపాల రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ లింగాల లక్ష్మీనరసింహరావు వద్యాలు చదివారు. శ్రీయుతులు ఆకెళ్ళ వ్యాఖ్యానము, డాక్టర్ చింతకుంట్ల రాంపా, ఆకెళ్ళ సుబ్బారావు, టి నారాయణరావు, ఈదల రామకృష్ణచౌదరి, అప్పల వెంకట్రావు, పప్పు భాస్కరరావు ప్రసంగించారు.

శ్రీయుతులు దొడ్డిపాల రామస్వామి, అవసరాల తిరుమలరావు, మానిన రామారావును, శ్రీ నరసి హమూర్తిని సన్మానించారు. కార్యదర్శి శ్రీ మైలవరపు రంగారావు అభినందనలు తెలిపారు.

విజయనగరంలో మంచినీటి ఎద్దడి

ఉన్నతాధికారులకు మునిసిపల్ సెక్రటరీ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, జూన్ 1—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె. ఎల్. లాల్, సహాయ కార్యదర్శి శ్రీ కె. ఎం. బైగ్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ టి.ఎం. అబ్దుల్ ఖాదర్, జిల్లామెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. గోవిందరాజులు, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. వెంకటేశ్వరరావు, ఆరోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్ ప్రభృతులు ఇటీవల ఇక్కడకు వచ్చారు. వెంటనే వారు మహారాణి గోషా ఆసుపత్రి, మహారాణా ఆసుపత్రి సందర్శించారు.

పురపాలక సంఘం ఆధ్వర్యం వెళ్ళి పట్టణంలో మంచినీటి ఎద్దడి విషయమై సంబంధితులు జరిపారు. పురపాలక సంఘం కార్యదర్శి శ్రీ సి. రామిరెడ్డి నీటి ఎద్దడి తీర్చడానికి తమ శాయశక్తులు కృషిచేస్తున్నామని, వర్షాభావంవల్ల ఇటువంటి క్లిష్టపరిస్థితి నిర్మాణమైనదని తెలియజేశారు. నెరియల్లచంపావతి నదిలో నీటిలేకపోవడంకేత మంతలోతు బోరుబావి త్రవ్వించి నీరు పంపు, లేదని ఇందులోనే పట్టణానికి నీరు వారాలకొకసారి వస్తున్నదని తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వంవారు తగు సహాయం చేయవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

ప్రభుత్వ

ఆంధ్ర యూనివర్సిటీ మెట్రిక్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 1—

1966 మార్చిలో జరిగిన మెట్రిక్యులేషన్ పరీక్షలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులై నారని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:

ఫస్టు క్లాస్:

17 251 458 64 511 32 43 78 613 62 96 97 714 17 27 43 61 75 803 41 81 950 82 84 1397 1452 1681 1723 35 37 40 49 96 1827 1919 46 54 64 81 2212 73 93 2303 07 30 54 2461 75 77 79 93 2539 76 85 87 2614 25 45 73 79 80 81 83 84 91 94 97 2700 11 2819 63 93 2948 3017 3146 3403 22 3839 43 47 58 61 66 97 3969 4056 63 65 78 87 90 4103 18 36 38 42 45 46 47 49 53 55 91 4228 37 91 95 4315 4586 4676 4719 70 76 83 91 4811 12 16 23 29 41 42 58 61 88 4906 07 16 18 22 24 25 26 37 5018 31 68 83 88 5104 06 17 59 73 97 5220 25 86 5479 5861 87 5936 43 63 85 91 96 6042 6115 30 6308 6614 27 73 6931 39 42 50 99 7006 08 10 16 28 29 31 41 46 61 71 74 80 82 96 7141 99 7215 40 7326 7464 7533 65 75 7675 7923 28 54 8169 75 78 84 97 8263 68 8317 53 8422 47 50 64 68 97 8515 18 38 43 49 51 57 59 66 67 8613 58 8759 69 79 95 96 8800 14 27 8908 63 9028 70 9103 05 29 30 35 36 44 48 49 50 51 53 54 62 75 83 85 87 93 94 99 9215 33 34 56 69 9324 86 9438 93 9502 28 46 9605 28 58 9894 9946 10042 10148 10433 10548 72 87 10770 91 97 10868 10914 19 66 11032 59 60 11181 11317 20 26 28 32 41 11345 50 61 74 11406 68 11623 11818 72 74 75 81 83 88 11903 12108 29 35 12235 53 12312 96 12412 34 12461 92 12507 42 65 66 69 99 12606 48 75 12723 46 48 12975 13086 13147 63 72 90 98 13200 05 20 22 45 53 60 62 69 79 91 13310 19 21 22 23 24-A 29 30 42 43 408 12 35 36 49 50 51 521 47 59 660 869 95 935 36 43 55 14080 14101 14 37 38 323 621 23 29 31 52 703 66 72 77 99 802 03 965 96 97

సెకండ్ క్లాస్

22 24 27 37 45 95 167 94 211 28 41 48 55 443 67 77 558 73 94 617 40 51 74 94 98 702 11 19 48 56 58 63 84 91 97 99 802 987 93 95 1003 14 41 77 94 1135 36 43 48 96 1206 47 1344 72 81 88 1427 29 35 41 49 61 75 85 92 1515 61 82 88 1638 39 48 55 56 57 72 76 77 1741 44 46 50 58 60 62 63 72 84 90 1818 32 34 35 36 37 46 52 65 73 79 1918 25 26 57 72 2012 69 2151 58 72 84 2253 64 67 70 2304 27 41 2409 41 47 81 91 2502 14 15 30 33 34 54 55 78 2607 08 18 46 54 75 77 86 93 95 99 2704 53 59 3806 11 42 48 72 75 89 91 3145 57 59 3008 19 19-a 22 52 71 3141 42 56 57 59 83 95 3244 49 55 60 64 77 3325 96 3445 80 3528 3557 60 63 71 72 84 90 3610 13 82 3718 22 23 33 37 3803 11 76 45 52 3972 76 78 90 93 95 4010 25 29 43 76 77 82 83 89 4105 11 13 37 39 43 44 67 83 99 4200 13 39 48 49 53 56 64 80 93 96 4301 4422 33 39 42 49 60 4508 52 63 65 71 95 4613 21 25 26 39 53 74 93 95 4713 14 16 19 42 55 69 82 4810 14 25 39 48 51 66 72 82 84 93 A 4928 38 44 58 81 98 5014 67 5101 22 35 39 89 5227 34 42 56 65 83 85 87 99 5344 98 99 5402 43 44 62 5535 36 38 87 5605 64 A 5725 28 54 71 79 90 92 5801 07 08 23 25 33 42 56 58 62 70 77 78 915 23 27 29 34 38 51 52 66 71 79 82 6041 46 51 6119 73 77 241 59 316 41 56 61 411 78 92 509 30 32 68 69 92 94 612 18 19 79 81 98 701 11 21 34 52 86 89 839 925 27 40 43 85 86 92 7015 18 27 33 67 81 91 97 07 105 18 70 77 94 202 30 68 53 55 322 28 57 69 73 80 7433 37 63 65 84 7528 49 50 75 7620 80 7727 63 7886 7913 33 77 95 8014 63 77 93 8111 12 24 67 80 82 91 93 8710 18 22 31 53 61 79 90 91 92 94 96 97 403 04 07 10 12 14 8301 03 09 13 16 21 28 36 48 49 52 79 86 91 8411 12 15 28 30 41 42 43 55 65 70 71 73 75 79 84 06 08 21 23 31 39 43 45 53 54 65 66 86 87 8541 96 8519 20 29 63 69 71 75 81 83 84 92 600 03 07 10 68 87 95 8712 22 25 34 35 40 63 67 16 19 32 33 37 55 63 64 73 92 8302 05 10 13 31 35 36 38 42 70 71 72 75 79 83 93 94 98 700 01 43 44 70 77 83 93 8904 11 18 27 48 03 04 10 26 30 37 35 36 39 42 44 53 68 72 73 86 9000 21 25 45 72 83 45 46 48 49 52 53 56 58 63 64 99 9100 02 09 13 14 19 24 28 37 041 66 67 68 72 74 75 77 82 83 89 47 55 57 59 60 61 63 65 69 70 76 91 98 800 02 12 17 27 29 30 31 78 81 84 95 97 9203 16 20 27 45 53 36 38 49 52 55 60 67 71 79 54 57 65 9301 26 38 49 55 63 80 82 83 94 97 900 06 09 10 17 9418 25 27 39 55 58 59 9506 09 36 13 37 47 45 49 55 59 67 69 40 43 48 55 63 66 67 69 70 75 90 70 76 6003 06 07 12 14 16 26 28 94 96 9602 09 24 26 40 42 43 53 56 32 34 35 45 50 52 54 55 59 61 62 60 79 82 98 9702 08 24 88 9823 30 67 71 73 75 76 84 98 99 102 04 33 42 45 63 78 9900 10 34 13 16 20 21 22 24 25 27 35 38 48 50 73 77 96-A 10004 13 19 39 84 96 02 06 08 10 43 45 46 23 34 41 72 83 86 10116 10207 62 65 87 88 91 304 05 18 78 82 10327 54 92 10445 69 75 92 26 28 38 39 44 45 46 48 49 50 53 10509 21 22 26 54 57 70 71 82 84 57 58 60 62 65 66 70 80 85 87 69 10601 16 31 34 60 62 90 94 10721 90 91 92 402 08 10 14 25 33 34 38 14 15 17 19 29 36 46 55 56 57 65 39 41 48 51 53 54 59 63 65 68 47 48 59 61 69 88 92 93 96 10802 69 72 74 84 93 96 504 06 07 34 33 75 10935 63 90 91 95 97 11021 34 41 47 49 58 01 75 79 80 81 86 88 31 33 55 92 11133 47 76 11705 07 90 93 96 605 06 07 09 10 15 17 23 09 44 57 88 11342 58 79 11404 40 28 30 39 40-A 46 69 77 80 82 97 53 80 11539 71 11633 35 78 95 11736 710 19 20 23 29 31 43 46 49 55 57 72 11816 19 29 49 62 93 11902 23 65 75 77 811 15 19 20 25 43 47 34 61 72 95 12027 28 44 52 83 12100 56 58 74 82 85 90 98 900 11 12 37 38 57 63 89 92 95 12221 61 62 39 53 56 58 60 66 74 77 78 82 83 12315 72 74 99 12413 16 26 55 85 87 95 96 97 7002 03 05 22 23 25 26 93 95 12502 11 16 37 41 74 84 89 32 38 50 53 54 75 79 90 92 95 11213 16 21 31 32 34 35 37 40 41 12604 05 13 16 18 19 42 63 94 12708 97 100 03 07 24 30 42 46 61 63 95 97 11310 27 29 35 36 35 37 12207 28 44 52 83 12100 49 51 54 56 57 65 68 75 37 53 55 59 63 72 77 85 95 11409 78 91 95 96 204 11 12 18 22 23 28 11 15 18 34 39 44 54 55 61 70 73 29 41 50 51 56 60 71 72 74 304 05 09 11510 13 26 40 46 49 51 55 72 78 12 15 16 20 21 30 32 40 41 43 44 47 86 91 94 99 11601 03 04 16 48 56 58 60 61 62 65 67 72 77 78 88 25 32 52 54 56 67 191 407 21 31 35 58 59 60 65 67 75 63 69 73 86 91 93 96 99 82 85 89 94 97 99 505 07 13 36 37 11710 13 17 23 40 46 59 61 67 89 7545 51 52 63 68 70 73 83 92 97 11302 04 14 25 30 37 38 40 43 45 7601 06 07 10 11 15 17 22 23 25 28 54 76 80 84 85 86 88 90 94 95 96 32 33 36 42 45 46 56 57 63 68 69 1904 06 11 14 20 41 44 48 49 52 76 84 98 7705 06 09 14 25 32 34 35 64 66 67 68 75 81 83 84 90 91 97 36 42 58 65 66 70 71 73 86 93 97 12005 13 17 18 26 30 37 39 40 7803 04 07 32 57 66 67 81 83 7918 19 46 56 61 62 63 66 68 76 77 84 86 21 22 75 27 31 34 41 45 47 49 57 88 92 93 12100 04 05 10 17 24 36 59 76 8001 11 19 23 28 29 34 35 43 53 73 77 81 82 85 87 91 98 41 49 55 58 60 61 69 73 88 92 12224 25 28 30 34 49 55 56 59 94 95 to 98 8100 05 08 09 10 13 18 89 12301 02 06 11 16 24 26 36 37 23 26 28 34 36 37 39 40 47 53 54 43 48 50 63 65 68 71 73 75 79 56 63 65 71 72 79 89 95 96 98 81 84 85 87 93 12404 08 14 22 8200 01 06 23 26 28 29 38 39 44 57 60 67 70 80 43 51 60 62 68 73 80 96 99 82 84 86 89 92 305 10 12 18 19 12500 03 15 18 21 24 26 40 47 22 29 30 33 39 41 43 55 57 59 69 70 50 54 55 56 73 76 88 91 94 96 73 75 77 87 90 91A 92 93 96 98 409 12600 03 12 14 25 27 44 54 64 65 13 18 19 23 33 to 38 51 52 54 57 59 67 70 74 76 81 85 89 95 12700 01 63 74 76 94 98 501 06 07 12 13 14 02 03 13 21 22 40 42 47 50 55 58 17 19 27 28 29 42 46 50 55 64 71 76 61 64 72 75 76 85 86 12803 05 12 85 92 94 99 8500 02 05 21 30 43 44 45 54 58 60 61 65 17 20 31 34 35 36 39 42 to 67 70 94 95 901 18 20 22 23 24 26 45 49 to 52 57 59 to 62 64 29 35 36 41 45 62 84 89 91 92 66 69 77 78 80 84 86 92 98 8700 96 13005 08 22 31 40 41 61 62 63 05 08 09 13 16 17 18 20 21 70 74 75 76 77 82 83 88 100 13 16 24 28 30 31 32 37 42 43 46 47 17 28 38 40 41 45 46 48 49 53 49 56 62 64 66 70 72 76 77 78 55 56 59 61 62 71 78 79 81 82 84 85 87 90 94 8806 to 81 93 94 96 97 202 03 04 09 11 12 16 20 22 to 06 07 15 16 19 28 30 41 42 26 30 33 39 40 41 51 56 58 49 64 68 70 71 75 77 84 97 59 63 66 69 74 75 76 80 84 85 88 99 300 08 09 12 16 24 26 28 31 33 92 8901 06 07 12 22 26 28 30 35 38 39 44 45 46 47 50 55 70 72 73 74 39 40 42 43 49 50 62 64 73 76 80 75 81 85 89 94 99 402 10 21 22 24 81 85 89 91 92 95 9001 14 17 33 38 39 40 43 45 52 53 60 18 2627 30 33 34 41 43 44 64 68 69 77 80 88 96 505 07 11 16 18 22 27 33 34 36 48 49 51 52 55 61 63 65 68 75 86 88 600 01 09 13 14 16 19 25 28 29 45 46 49 70 04 05 06 09 13 20 21 22A 28 32 37 88 92 94 97 98 9106 07 11 12 15 51 52 55 61 63 65 68 75 86 88 600 40 45 50 56 57 60 63 70 71 85 86 18 20 22 26 27 32 42 43 52 56 64 67 01 09 13 14 16 19 25 28 29 45 46 49 89 92 96 99 900 04 05 08 11 29 31 77 80 82 86 91 92 96 9201 03 07 11 62 64 68 76 79 80 81 82 84 85 89 98 34 39 40 41 43 65 78 84 87 89 90 97 14 21 23 25 28 30 31 35 36 38 39 42 70 01 04A 06 07 01 10 11 13 21 31 5001 02 03 05 07 13 15 16 17 19 20 50 59 60 62 64 66 67 74 87 91 94 98 34 35 37 39 41 43A 47 48 56 59 61 22 24 25 27 29 30 34 37 41 42 44 9310 11 15 16 17 20 30 31 32 40 42 66 90 96 98 800 04 0 19 21 24 47 57 63 65A 66 71 72 78 81 85 90 43 51 52 53 57 61 62 64 31 32 46 61 67 83 88 97 905 07 14 70 78 85 87 89 94 97 99 9401 19 30 33 37 53 59 62 66 69 70 71 12 13 26 33 41 46 48 58 61 63 66 70 43 49 52 53 56 60 69 73 76 84 26 31 38 44 45 48 53 55 56 59 6 14 16 20 21 22 25 28 32 36 37 73 80 81 93 97 14011 13 15 20 21 27 29 32 33 44 49 50 51 54 59 60 06 08 10 15 16 17 22 29 30 68 70 77 78 79 87 91 95 96 98 12 19 05 09 10 13 16 22 25 28 32 36 37 64 67 75 80 86 87 93 98 99 202 03 22 24 27 36 44 49 61 62 65 67 78 86-A 89 99 301 07 08 10 13 31 69 72 84 89 92 96 9707 12 13 14 19 23 05 09 12 13 14 16 24 47 63 66 68 33 35 36 38 39 40 42 44 46 48 50 25 27 30 32 33 37 43 46 51 64 67 68 71 77 79 89 92 94 96 14100 52 55 60 58 60 63 69 75 80 87 92 97 9302 08 19 20 21 75 26 28 29 06 08 10 15 16 17 22 29 30 82 87 91 93 98 14401 04 08 16 20 24 26 29 30 31 37 44 50 54 31 35 36 39 41 43 44 48 52 54 56 57 56 58 61 63 66 72 73 83 86 88 94 96 60 61 62 64 66 70 77 83 88 to 91 98 501 08 09 10 12 14 17 29 32 37 38 57 61 71 76 80 87 83 85 87 96 98 10000 45 52 53 61 63 66 67 68 78 90 91 9901 04 11 15 21 24 26 30 44 51 54 02 03 06 07 08 09 20 21 28 29 32 38 98 601 05A 16 20 26 28 30 38 51 56 43 10 46 52 54 66 70 85 89 95 98 99 59 60 61 78 81 83 84 85 90 10101 06 07 10 12 14 29 33 38 41 42 91 92 94 95 97 701 08 11 18 27 47 56 63 66 74 83 85 86 91 98 10202 27 28 30 32 41 42 46 47 53 54 55 6 06 09 13 16 25 31 32 34 36 37 38 40 63 64 74 76 78 87 84 85 89 95 96 55 63 66 68 72 85 86 98 10306 08 801 05 07 16 21 24 29 32 37 49 7 14 15 17 20 26 30 35 38 49 52 63 66 63 64 74 76 78 87 84 85 89 93 97 71 79 82 87 91 96 10404 14 22 27 40 74 87 89 93 907 18 21 24 27 41 49 5 41 48 50 58 59 65 70 71 78 83 93 58 62 63 66 68 70 00 75 77 84 8 97 10500 03 04 08 10 11 17 16 90 91 94 95 20 23 38 40 49 62 63 64 66 73 76 78 83 86 10606 11 22 30 59 67 69 to 73 76 82 88 91 93 96 10714 18 19 20 26 39 42 54 57 58 60 63 64 71 73 75 76 84 87 10805 08 11 13 25 27 28 32 34 37 40 43 44 47 48 51 53 54 58 67 64 71 73 76 79 83 91 92 10900 02 04 06 07 12 15 17 18 26 27-28 30 34 37 38 41 43 44 45 51 56 58 60 62 80 94 11003 15 20 28 34 42 47 48 50 52 58 65 68 72 73 77 78 84 85 86 11103 05 12 14 16 17 22 23 24 32 35 38 41 42 48 49 51 64 71 77 78 80 84 86 11213 16 21 31 32 34 35 37 40 41 61 63 95 97 11310 27 29 35 36 37 53 55 59 63 72 77 85 95 11409 11 15 18 34 39 44 54 55 61 70 73 11510 13 26 40 46 49 51 55 72 78 91 94 99 11601 03 04 16 25 32 52 54 56 67 63 69 73 86 91 93 96 99 11710 13 17 23 40 46 59 61 67 89 11302 04 14 25 30 37 38 40 43 45 54 76 80 84 85 86 88 90 94 95 96 1904 06 11 14 20 41 44 48 49 52 64 66 67 68 75 81 83 84 90 91 97 12005 13 17 18 26 30 37 39 40 46 56 61 62 63 66 68 76 77 84 86 88 92 93 12100 04 05 10 17 24 36 43 53 73 77 81 82 85 87 91 98 12224 25 28 30 34 49 55 56 59 12301 02 06 11 16 24 26 36 37 43 48 50 63 65 68 71 73 75 79 81 84 85 87 93 12404 08 14 22 43 51 60 62 68 73 80 96 99 12500 03 15 18 21 24 26 40 47 50 54 55 56 73 76 88 91 94 96 12600 03 12 14 25 27 44 54 64 65 67 70 74 76 81 85 89 95 12700 01 02 03 13 21 22 40 42 47 50 55 58 61 64 72 75 76 85 86 12803 05 12 21 30 43 44 45 54 58 60 61 65 67 70 94 95 901 18 20 22 23 24 26 29 35 36 41 45 62 84 89 91 92 13005 08 22 31 40 41 61 62 63 70 74 75 76 77 82 83 88 100 13 16 17 28 38 40 41 45 46 48 49 53 55 56 59 61 62 71 78 79 81 93 94 96 97 202 03 04 06 07 15 16 19 28 30 41 42 49 64 68 70 71 75 77 84 97 300 08 09 12 16 24 26 28 31 33 39 44 45 46 47 50 55 70 72 73 74 64 68 69 77 80 88 96 505 07 11 16 18 22 27 33 34 36 48 49 51 52 55 61 63 65 68 75 86 88 600 01 09 13 14 16 19 25 28 29 45 46 49 70 04 05 06 07 01 10 11 13 21 31 62 64 68 76 79 80 81 82 84 85 89 98 01 09 13 14 16 19 25 28 29 45 46 49 32 37 42 43 52 56 64 67 01 07 11 14 21 23 25 28 30 31 35 36 38 39 42 70 34 35 37 39 41 43A 47 48 56 59 61

ఎకరాకు 55 బస్తాలు

శ్రీరామనగర్‌లో తైచుంగ్ నేటివ్-1 రాలుబడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఒంగోలు, జూన్ 1—

ఇక్కడకు 60 మైళ్ళ దూరంలోవున్న రాయచూర్ జిల్లాలోని శ్రీరామనగర్‌కు చెందిన ఆంధ్ర రైతు శ్రీ కామినేని వెంకయ్య చౌదరి తమ 11 ఎకరాల భూమిలో "తైచుంగ్ నెటివ్-1" ఊక్సి ఎకరాకు 55 బస్తాల ధాన్యాన్ని పండించి రాష్ట్ర రైతాంగానికే ఆదర్శ పాయుడయారు.

మొన్న సాయంత్రం జరిగిన "ఫీల్డు డే" ఉత్సవానికి గుంటూరు డివిజనల్ కమిషనర్ శ్రీ జి. వి. కె. రావ్, రాయచూర్ జిల్లా కమిషనర్ శ్రీ జయకుమార్ ఎన్‌గోలే అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ యస్. వి. పాటిల్, శ్రీకృష్ణదేవరాయ తరగతులు, మైసూరు రాష్ట్ర కాసర సభ్యుడు శ్రీ ఆనగొంది రాజా తిమ్మదేవరాయ, జిల్లా అధికార, అధికార ప్రముఖులు, పలువురు వ్యక్తిగత ప్రతిపత్తిగల శ్రీ చౌదరి "తైచుంగ్ నేటివ్-1" క్షేత్రాన్ని పరిశీలించారు. వారందరి సమక్షంలోనే పైరును కోయించి, కొట్టించి ధాన్యాన్ని కొటాపేయించగా ఎకరాకు 55 బస్తాలు (75 కే. జి.) వచ్చినట్టు నిర్ధారణకొచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు కాసనసభ సభ్యులు రాజా తిమ్మదేవరాయ అధ్యక్షత వహించారు. గుల్బర్గా డివిజనల్ కమిషనర్ శ్రీ జి. వి. కె. రావ్ ప్రసంగిస్తూ, "తైచుంగ్ నేటివ్-1" వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన ప్రతిభను సాధించినదనీ, దేశం ఎదుర్కొంటున్న ఆహార సమస్యను ఈ వరి పండించి తీర్చగలదనీ అభిప్రాయపడ్డారు. ప్రయోగాత్మకంగా, ప్రయోగాత్మకంగా మార్గదర్శకులైన శ్రీ చౌదరి కార్యదక్షతను కొనియాడారు.

గ్రికల్చరల్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ యస్. వి. పాటిల్, గంగావతి తాలూకా డిప్టీ అధ్యక్షులు శ్రీ వీరనగౌడ, శ్రీ బి. యస్. దేశాయ్ "తైచుంగ్ నేటివ్-1" వంగడం ఊడ్చి అధికోత్పత్తికి దోహదకారిగా తైచాంగాన్నికోరారు.

శ్రీ వెంకయ్యచౌదరి ఎకరాకు అరువందల రూపాయల ఖర్చు పెట్టి, "తైచుంగ్ నేటివ్-1"ను జపాన్ పద్ధతిలో 11 ఎకరాలలో సాగుచేశారు. బాక్టీరియల్ బ్లైట్ వంటి తెగుళ్లు సంక్రమించకుండా అధికారుల సహాయంతో వాటి బెడదను పరగడ చేసికొన్నారు.

వీరు హైదరాబాద్ మొక్కజొన్న, హైబ్రిడ్ జొన్న, హైబ్రిడ్ పత్తిను కూడ తమ పొలాలలో పైరు చేశారు. ప్రత్యేకించి హైబ్రిడ్ కోళ్ళ పెంపకానికి ప్రధాన "పౌల్ట్రీ కార్డు" అనే పేరుగల చేపల కేంద్రం కూడా ఆకర్షణీయంగా రూపొందించారు.

ప్రస్తుతం గంగావతిలో వున్న అమెరికన్ శాంతి సంఘం సభ్యులు వీరికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

రాయచూర్ జిల్లాలోని రైతాంగం ముఖ్యంగా తుంగభద్ర ప్రాజెక్టు సమీపాలలో స్థిరనివాస మేర్పరచుకొన్న ఆంధ్ర రైతులు ఈ ఉత్సవానికి అత్యధిక సంఖ్యలో హాజరై తైచుంగ్ నేటివ్-1ను వరిలించి సంతృప్తులయ్యారు.

ప్రముఖ సినీ దర్శకులు శ్రీ జిక్కిజాపీ తమ బృందంతోవచ్చి ఫిల్మ్స్ డివిజన్ తరఫున ఈ ఉత్సవాన్ని షూటింగ్ జరిపారు.

ఆడ్డతీగలవద్ద రోడ్డు బ్రిడ్జి

మంత్రి శ్రీ రాఘవులుచే ప్రారంభోత్సవం

రాజమండ్రి, జూన్ 1— ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోవున్న ఆడ్డతీగల రామవరం రోడ్డుపై రోడ్డు బ్రిడ్జికి రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ టి. వి. రాఘవులు మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఏజన్సీ గ్రామాలైన ఎ. రామవరం, పవనపలాలెం, చింతపల్లి, దేవరమాడుగుల మొదలైన వాటిని ఈ బ్రిడ్జి సన్నిహితం చేస్తుంది.

రోడ్లు, భవనాల శాఖ ఇంజనీర్ శ్రీ వై. పద్మనాభం ఉత్సవానికి అధ్యక్షత వహించారు. ఇంజనీరు శ్రీ పి. యతిరాజులు సాంకేతిక వివరాలు చదివారు.

కాసనసభ్యులు శ్రీ సి. మల్లికార్జునరావు, శ్రీ వడ్డి ముత్యాలరావు, అడ్డతీగల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ లోవరాజు బ్రిడ్జి వల్ల చుట్టుప్రక్కల ప్రజలకు కలిగేలాభాలను వివరించారు.

పబ్లిక్ రంగంలో సినిమా స్టూడియోలు

—నిర్మాణం సాధ్యంకాదని శ్రీ చెన్నారెడ్డి వివరణ

హైదరాబాద్, జూన్ 1— పబ్లిక్ రంగంలో సంస్థలు వర్ధిల్లడానికి తాను వ్యతిరేకిని కాకపోయినా, కొందరు సూచిస్తున్నట్టు ప్రభుత్వపరంగా హైదరాబాద్‌లో ఒక ఫిల్ం స్టూడియో ఏర్పాటు అవాలన్న విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

రాష్ట్రపతి అవార్డు, ఫిల్మ్ ఫేర్ అవార్డు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు చదువగా గెలుచుకున్న జగపతి వారి "అంతస్తులు" బృందాన్ని అభినందించడానికి నెవెన్‌స్టార్స్ సిండికేట్‌వారు మొన్న సారథి స్టూడియోలో ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షత వహిస్తూ ఫిల్ం స్టూడియో ప్రభుత్వపరంగా నడిపినప్పుడు ప్రతి విషయాన్ని ప్రభుత్వ యంత్రాంగానికివున్న అలవాటు చొప్పున జాప్యం జరగడం సహజమని అన్నారు. అలాంటప్పుడు సమయానికి అందలేని, ఇది అందలేదని ప్రభుత్వాన్ని వృథాగా విమర్శించకుండా కూర్చుంటే ప్రయోజనం వుండదని అయన అంటూ బహుశా ప్రభుత్వాన్ని నివ్వెరపాటు చెయ్యడానికే ప్రభుత్వపరంగా స్టూడియో ఏర్పాటు కావాలని ఆ పెద్దమనుషులు సూచించినట్టు తాను అనుమానం వేస్తున్నదికూడా అని అన్నారు.

శ్రీ ఎల్. వి. ప్రసాద్‌గారు స్టూడియో నిర్మించడానికి బంజారాహిల్స్‌లో స్థలాన్ని ప్రభుత్వం చూపిస్తే, ఇవ్వడానికి నిర్ణయించుకొన్నట్లు శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

స్టూడియో నిర్మాణానికి అప్పుగా రాష్ట్ర ప్రభుత్వం అయిదు లక్షల రూపాయలు మంజూరుచేసింది. హైదరాబాద్‌లో ఎన్ని స్టూడియోలు వచ్చినా సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని డాక్టర్ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డులపై వచ్చిన విమర్శలను అయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందిన చిత్రం, రాష్ట్రపతి అవార్డు పొందిన దుర్గా రాష్ట్ర అవార్డులకు నాణ్యతే పోటీగిందనుకోవడం పొరపాటు అని అన్నారు. "రాష్ట్రపతి అవార్డు రాకపోతే ఇతమేము చేసింది తప్పు అనేనా మీ అర్థం" అని సూటిగా ప్రశ్నించారు.

ఫిల్ం పరిశ్రమలో ఈ నాడు చెలరేగిన దుమ్ము దుమారం, కలుషిత రాజకీయాలు వెర్రివాడలు వడుతున్నాయని అన్నారు.

వీటిని మనసులో వుంచుకొనే గాబోలు, రాష్ట్ర అవార్డులు నిర్ణయించడానికి జడ్జీలుగా రావడానికి చాలామంది పెద్దలు వెడుతున్నారని శ్రీ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

సినిమాలకు, సినిమా వ్యక్తులకు ప్రజాబాహుళ్యంలో ఒక ప్రత్యేక స్థానం వున్నదని అభిప్రాయపడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు అన్నారు. పైకిరిడెకొక్కేవాడికి, పీడలో వుంచేవాడికి పెద్దలకు విన్నంత సరిసమానంగా సినిమాలతో అరింపు జరుగుతుందని అన్నారు. ప్రజలలో సినిమాలంటే వైరాగ్యము వున్నదని అయన పేర్కొన్నారు.

కాకినాడ కాంగ్రెసులో ప్రేక్షకులందరు దివిరివరకు ఓపికగా ఉపన్యాసాలు వినడానికి కారణం, వేదికమీద కూర్చున్న జగ్గయ్య దివరకు ధ్యాన్ని చేసిన ఇ. వి. వరోజు అన్న విషయం జనాలందరికి తెలియకపోయినా తనకు బాగా తెలుసునని అన్నారు.

సినిమాలన్నా, సినిమా వ్యక్తులన్నా ప్రజలలోవున్న గ్లామరును సమాజ వికాసానికి దక్కుగా వుపయోగించుకోవాలని, ఇది అందరి కర్తవ్యం కూడా అని అన్నారు.

ముందుగా నెవెన్ స్టార్స్ సిండికేట్ అధ్యక్షులు శ్రీ బి. ఏ. వి. కాందిల్య స్వాగతం చెప్పారు.

సిండికేట్ సభ్యులు శ్రీ రామన్ రచించిన "ఇద్దరు భగవానుని" "తైలవర్ణ చిత్రాన్ని భగవతి పిక్చర్స్ నిర్మాత శ్రీ రాజేంద్ర ప్రసాద్‌కు ఈ సందర్భంగా బహూకరించారు.

శ్రీ రాజేంద్ర ప్రసాద్ తమకోసం జరిగిన అభినందనసభకు కృతజ్ఞతలు తెలియజేశారు

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ వరుసగా మూడు అవార్డులు పుచ్చుకొన్న నిర్మాత, తన నిర్మాత అవడం తనకు చాలా ఆనందంగా వున్నదని అన్నారు.

శ్రీ రేంగి ప్రసాద్ గిస్తూ "శ్రీ రాజేంద్ర ప్రసాద్ వయసుకు చిన్నవాడయినా మనసు అశక్తమంటది" అని అన్నారు. కాంతం, ఓర్పు గుణాలతో సినిమారంగంలో విజయవంతమైన నిర్మాతగా రాణిస్తున్నారని అన్నారు.

శ్రీ కె. వి. గోపాలస్వామి మాట్లాడుతూ సినిమాలలో "సెక్స్" "స్టంట్" మోతాదుకు మించి పోతున్నదని విమర్శించారు.

నెవెన్ స్టార్స్ సిండికేట్ కార్యదర్శి శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు.

నిర్మాతలోపాటు చిత్రంలో నటించిన శ్రీ నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, డైరెక్టర్ మధుసూదనరావుగార్లకు ఈ సందర్భంలో ఘనంగా సన్మానం జరిగింది.

పటమ్ జూన్ 1— పి. డబ్ల్యు. డి. శాఖ, కమునత్రులు, పవర్ హౌస్‌లు మొదలయిన వాటిలో పనిచేసే నాలుగువేలమంది. ఉద్యోగులు నిన్న సమ్మెకు సిద్ధపడినట్టు గోవా ప్రాంతంలో పారిశ్రామికంలో తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది.

క్రీడాభిరామం

సెంట్రా ఫైనల్స్‌కు టెల్గిగాఫ్స్ చేరిక

రవీంద్ర మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 1— సికిందరాబాదు కిళ్ళాగ్రౌండ్సులో నిన్న జరిగిన నాలుగవ రవీంద్ర ఫీస్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో టెల్గి ఫ్రెండ్స్ క్రికెటేరియన్ క్లబ్, సెంట్రల్ రైల్వే వర్క్‌షాప్స్ లాలాగూడా జట్టును 3-0 స్కోరుతో ఓడించి టోర్నమెంట్ సెమీ-ఫైనల్స్‌కు చేరుకున్నది.

ఆట ప్రారంభమయిన పదిమిదవ నిముషంలోనే ఇన్‌సైడ్ లెఫ్ట్ దేవేందర్ గోలు చేయడంతో టెల్గిగాఫ్స్ జట్టుకు ఆధిక్యం లభించింది. దేవేందర్ స్కోరుచేసిన తరువాత నిముషానికి అవుట్‌సైడ్-లెఫ్ట్ రాజేష్ మరొక గోలు చేయడంతో టెల్గిగాఫ్స్ జట్టుకు 2-0 స్కోరు లభించింది.

ఆట రెండవ సగభాగం 10వ నిముషంలో ఇన్‌సైడ్ లెఫ్ట్ తుకారాం మరొక గోలును కొట్టాడు. దీనితో టెల్గిగాఫ్స్ జట్టుకు ఘన విజయం దక్కింది.

లండన్ టెన్నిస్ మ్యాచ్‌లో నిరూపా వసంత గెలుపు

లండన్, జూన్ 1— ఇక్కడ మొన్న జరిగిన లోదర్ టెన్నిస్ టోర్నమెంట్ వీమెన్స్ సింగిల్స్ మ్యాచ్ మొదటి రౌండులో ఇండియాకు చెందిన ఆసియన్ చాంపియన్ నిరూపా వసంత అసమాన క్రీడా కౌశలాన్ని ప్రదర్శించి గే పఫ్మాన్ (గ్రేట్)పై 6-4, 6-2 స్కోరుతో విజయాన్ని సాధించింది.

అయితే ఇండియాకు చెందిన బేగం ఫాన్ మొదటి రౌండు మ్యాచ్‌లో అడా బక్కర్ (నెదర్‌లాండ్స్)పై ఓడిపోయింది. 4-6 6-0, 6-1 స్కోరుతో ఈ మ్యాచ్‌లో విజయం డచ్ మహిళ అడా బక్కర్‌కు దక్కింది.

వరల్డ్ బాంటం వెయిట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

టోక్యో, జూన్ 1 — ఇక్కడ నిన్న జరిగిన వరల్డ్ బాంటంవెయిట్ బాక్సింగ్ పోటీలో ఎడర్ జాప్రీ [బెజిల్] ఓడించి వరల్డ్ బాంటంవెయిట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను జపాన్‌కు చెందిన సాహికిరికి కైవసం చేసుకున్నారు.

లోకో రన్నింగ్ షెడ్‌పై ఆర్.టి.ఆర్.సి. గెలుపు

సికిందరాబాద్, జూన్ 1 — జి. ఖాన్ గౌండ్సులో నిన్న సాయంత్రం జరిగిన రవీంద్ర ఫీస్ సోకర్ టోర్నమెంట్‌లో రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ రిక్రియేషన్ క్లబ్ జట్టు, లోకో రన్నింగ్ షెడ్ జట్టుపై 4-0 స్కోరుతో విజయాన్ని సాధించి సెమీఫైనల్స్‌కు చేరుకున్నది.

ఆట ప్రారంభమయిన మొదటి 15 నిముషాల కాలంలో ఇరు జట్టుల మధ్య పోటీ తీవ్రంగా జరిగింది. రెండు జట్టుల విజయం కోసం విశ్వప్రయత్నం చేశాయి.

అయితే ఆర్.టి.ఆర్.సి. జట్టు క్రమంగా ఒత్తిడిని పుంజుకొని ఆటలో విజృంభించి, 26వ నిముషంలో రైట్ విన్సెంట్ గోలును స్కోరుచేయడంతో ఆర్.టి.ఆర్.సి జట్టుకు ఆధిక్యత హెచ్చింది. తరువాతమూడు నిముషాలకు రైట్ హాఫ్ అసార్ మరొకగోలు చేశాడు. ఆటసగం జరిగేసరికి విన్సెంట్ రొక గోలు చేశాడు.

ఆటముగియడానికి 10నిముషాలముందు ఆర్.టి.ఆర్.సి. జట్టు నాలుగవగోలును కూడా చేసి విజయాన్ని సాధించింది.

త్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తుంది!
విజయవంతమైన 2 వ వారం!!
నవరంగ్-విజయవాడ
రోజూ 3 ఆటలు,
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు.

O.S.S.117
MISSION FOR A KILLER
EASTMANCOLOR FRANSCOPE

ఒ.యస్.యస్. 117
మిషన్ ఫర్ ఎ కిల్లర్
[కన్నడ కలర్—ఫ్రాంస్కోపు]
—పూర్ణా ప్రొడక్షన్స్ టిక్

తదుపరి కేంద్రం:
శ్రీ లీలామహల్—గుంటూరు

విశాఖపట్టణమునకు విచ్చేసినపుడు
ఆధునిక సౌకర్యములుకల
హోటల్ పూర్ణా"ను దయచేయండి

Suvarna

Printed and Published by N. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada - 2. Editor: Narla Venkateswara Rao.